ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
16
ఆదివారం 27 ఆగస్టు 2017

ఓ గణపయ్య.. మళ్లీ రావయ్య!

జై జై గణేశా జై కొడతా గణేశా... దండాలయ్యా ఉండ్రాళ్లయ్య దీవించయ్య దేవా!.. ఇలా బొజ్జ గణపయ్యను ఆరాధిస్తూ శుక్రవారం వినాయక చవితి పర్వదినాన్ని జిల్లావాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ముఖ్యకూడళ్లలో సినిమా సెట్టింగ్‌ను తలపిస్తూ ఏర్పాటు చేసిన వేదికపై గణనాథుడిని కొలువుదీర్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇళ్లలోనూ బుజ్జి గణపయ్య ప్రతిమలను ఏర్పాటు చేసి, వ్రతాలు ఆచరించారు. సాయంత్రంపూట గణపయ్యలను దర్శించుకునేందుకు ప్రజలు తరలిరావడంతో కూడళ్లు కిక్కిరిసిపోయాయి.

నెల్లూరు : తిరుమల వెంకన్నస్వామిని తలపించేలా..



- వేడుకగా, ఉత్సాహంగా 'చవితి'
- విభిన్న ఆకృతులతో ఆకట్టుకున్న విఘ్నేశ్వరుడు
- సినీ పరిశ్రమను తలపించేలా సెట్టింగులు
- ప్రముఖుల పూజలు



బైబై గణేశా... వాకాడు మండలం తూపిలిపాళెం తీరంలో నిమజ్జనం..

- వివరాలు లోపలిపేజీల్లో

ఈసారి ఏ ప్రశ్నలో..


- నేడు మళ్లీ వైసీపీ ఎమ్మెల్యేల విచారణ

- ఉదయం 11 గంటలకు కోటంరెడ్డి, 12 గంటలకు అనిల్
- మరోసారి ప్రశ్నించనున్న ఏఎస్పీ శరత్‌బాబు
- జిల్లా పోలీసు కార్యాలయం వద్ద భారీ భద్రత
- సమాధానాలు రాకుంటే మరో సిట్టింగ్!?
- పోలీసు అదుపులో ఎమ్మెల్యే కాకాణి అనుచరుడు 'మెట్టా'
- కృష్ణసింగ్‌కు రూ.1.5 కోట్లు ఇచ్చినట్టు సమాచారం
- పూర్తి వివరాలు రాబట్టే పనిలో టాస్క్‌ఫోర్స్

క్రికెట్ బెట్టింగ్ వ్యవహారంలో ఈ నెల 22వ తారీఖున నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలను విచారించారు. కేవలం చెరో గంట మాత్రమే ప్రశ్నిస్తామన్న ఏఎస్పీ శరత్‌బాబు కోటంరెడ్డిని రెండు గంటలు.. అనిల్‌ను ఒకటిన్నర గంటపాటు సుదీర్ఘంగా ప్రశ్నించారు. అయితే వారి నుంచి సరియైన సమాధానాలు రాలేదో.. ఇంకా ఏమైనా ప్రశ్నలు ఉన్నాయనో ఈ నెల 27వ తేదీన మరోసారి విచారణకు రావాలని కోరారు. దీంతో ఆదివారం ఉదయం విచారణకు వెళ్లనున్న ఎమ్మెల్యేలను ఏం ప్రశ్నలు అడగనున్నారో అందరిలో ఉత్కంఠ నెలకొంది. అడిగే ప్రశ్నలన్నిటికీ వారి నుంచి సంతృప్తికర సమాధానాలు వస్తే ఓకే. లేదంటే మూడో సిట్టింగ్ తప్పదేమోనన్న అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఈ విచారణకు వేదికగా ఉన్న జిల్లా ఎస్పీ కార్యాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మరోవైపు సర్వేపల్లి వైసీపీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి జరిపిన ఆర్థిక లావాదేవీలపైనా పోలీసులు ఆరా తీస్తూ విచారిస్తున్నారు.



అనిల్‌కుమార్



కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

'దేశం'లో దిద్దుబాటు.. వైసీపీలో అంతర్మథనం

2

- క్రికెట్ బెట్టింగ్‌లకు రాజకీయ రంగు
- బాధ్యులపై వేటుకు టీడీపీ సిద్ధం
- కేసులో అత్యధికులు వైసీపీ నేతలే!
- విచారిస్తున్న స్పెషల్ టాస్క్‌ఫోర్స్

ఏసీబీ వలలో తహసీల్దారు



ఏసీబీకి పట్టుబడిన తహసీల్దారు రాంబాబు, స్వాధీనం చేసుకున్న నగదు

- బాలాయపల్లిలో లంచావతారం
- రూ.30వేలు తీసుకుంటూ దొరికిపోయాడు!
- ఈ-పాస్ బుక్ మంజూరుకు నగదు డిమాండ్
- ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు
- పక్కా ప్రణాళికతో పట్టుకున్న అధికారులు
- రెండు నెలల క్రితమే పదోన్నతి

'రెవెన్యూ'లో బరితెగింపు

- పెచ్చుమీరుతున్న అవినీతి
- 8 నెలల్లో ముగ్గురు తహసీల్దార్ల సస్పెన్షన్
- తాజాగా బాలాయపల్లిలో..
- ఇద్దరు డీటీలు, ఓ ఎస్‌ఐ, వీఆర్‌వోలపై వేటు
- చర్యలు తీసుకుంటున్నా మార్పు శూన్యం

- వివరాలు 6లో

'కాస్మోటిక్' చెల్లింపులకు బ్రేక్

3 నెలలుగా విద్యార్థుల ఎదురు చూపు

- వివరాలు 3లో

కావలిలో పందుల పెంపకందారుల ఆందోళన

- వివరాలు మెయిన్‌లో..

ఈసారి

ఏం అడుగుతారో!?

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నెల్లూరు నగరం, రూరల్ వైసీపీ ఎమ్మెల్యే పోలుబోయిన అనిల్‌కుమార్‌యాదవ్, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలను ఆదివారం రెండో విడత విచారణ నిర్వహించనున్నారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఏఎస్పీ శరత్‌బాబు సారథ్యంలో ఈ విచారణ జరగనున్నది. ఈనెల 22న జరిగిన తొలి విచారణలో కొన్ని ప్రశ్నలకు ఎమ్మెల్యేల నుంచి ప్రశ్నలు రాబట్టారు. ఇంకా అదనపు ప్రశ్నావళిని రూపొందించారు. ఈ విచారణలో పూర్తి వివరాలు వెల్లడైతే అరెస్టులు చేసే అవకాశం ఉందని, లేదంటే మూడో సిట్టింగ్ కూడా జరిగే అవకాశాలు ఉన్నట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. సర్వేపల్లి వైసీపీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి జరిపిన ఆర్థిక లావాదేవీలపై పోలీసులు ఆరా తీస్తూ విచారిస్తున్నారు. ఈ మేరకు పోలీసు కార్యాలయం ఎదుట తగు బందోబస్తు ఏర్పాటు చేశారు. క్రికెట్ బెట్టింగ్‌లు వ్యవహారంలో కీలక సూత్రధారి, అంతర్జాతీయ క్రికెట్ బుకీ కృష్ణసింగ్ అందించిన సమాచారం మేరకు ఇప్పటికే పలువురిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నెల 20న సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డిలకు 160 సీఆర్‌పీఎస్ నోటీసులు జారీ చేసి 22న జరిగే విచారణకు హాజరు కావాలని ఏఎస్పీ శరత్‌బాబు కోరారు. దీంతో 22న ఇద్దరు ఎమ్మెల్యేలు విచారణకు హాజరయ్యారు. ప్రధానంగా కృష్ణసింగ్‌తో ఉన్న అనుబంధం ఏమిటి, ఆయన ఆర్థిక లావాదేవీలపైనే విచారణ సాగింది. రూరల్ ఎమ్మెల్యేకు సంధించిన ప్రశ్నల్లో ప్రధానంగా కృష్ణసింగ్‌తో ఉన్న పరిచయం, నెల్లూరు కార్పొరేషన్ మేయర్ ఎన్నికల్లో గోవా క్యాంపు, ఫోన్ సంభాషణ, కృష్ణసింగ్‌తో ఆర్థిక లావాదేవీలు వంటి వివరాలు రాబట్టారు. మూడు గంటలపాటు విచారించి వివరాలు సేకరించారు. ఆ తరువాత మధ్యాహ్నం 2 గంటలకు అనిల్‌ను ఒకటిన్నర గంటపాటు విచారించారు. కృష్ణసింగ్ ఎన్నికల ఫండ్ ఇచ్చాడా, కృష్ణసింగ్‌తో ఉన్న పరిచయం ఏమిటి, ఎల్ఎస్ఆర్ ఆఫీసుకు వెళుతుంటారా, కృష్ణసింగ్‌తో ఫోన్‌లో సంభాషించారా వంటి అంశాలను అనిల్ నుంచి రాబట్టారు. అయితే, ఆ రోజు అరెస్టులు ఉంటాయని ప్రచారం సాగింది. కానీ పోలీసులు మాత్రం ఈ నెల 27న మరో సారి విచారణకు రావాలని ఇద్దరు ఎమ్మెల్యేలను కోరారు.

- నేడు మళ్లీ వైసీపీ ఎమ్మెల్యేల విచారణ
- మొదట కోటంరెడ్డి, ఆ తర్వాత అనిల్
- మరోసారి ప్రశ్నించనున్న ఏఎస్పీ శరత్‌బాబు
- 'మెట్టా' ఆర్థిక లావాదేవీలపై ఆరా

● నేడు మరో సారి విచారణ

తొలివిచారణలో ప్రదానంగా గోవా క్యాంపులో పెట్టిన ఖర్చు, వాటి లెక్కలపైనే ఆరా తీసినట్లు సమాచారం. ఈ విచారణలో ఎమ్మెల్యేలు చెప్పలేని కొన్ని ప్రశ్నలకు ఆదివారం జరిగే విచారణలో పూర్తిస్థాయిలో వాటికి సమాధానాలు రాబట్టే విధంగా ప్రశ్నావళిని రూపొందించారు. తొలి విచారణలో సంధించిన ప్రశ్నలతోపాటు రెండో విడతలో అడగాల్సిన ప్రశ్నలను ఇప్పటికే పోలీసులు సిద్ధం చేశారు. ప్రజా ప్రతినిధులు కావడంతో విచారణ కూడా ఎంతో గౌరవంగా నిర్వహించాల్సి రావడం ప్రతి ప్రశ్నకు సమయం తీసుకుంటోంది. ఏఎస్పీ శరత్‌బాబు సారథ్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, 12 గంటలకు సిటీ ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ విచారణ జరగనుంది. ఈ విచారణ కూడా సంతృప్తికరంగా లేకపోతే మూడోసారి కూడా విచారణకు ఎమ్మెల్యేలను పిలిచే అవకాశాలు ఉన్నట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. విచారణ తరువాత అరెస్టులు ఉంటాయా అన్న ప్రశ్నకు పోలీసు వర్గాలు మొదట విచారణ ముగియనీయండి.. ఆ తరువాత అరెస్టుల విషయం మాట్లాడుతాం, పక్కా సమాచారం ఉండబట్టే ఎమ్మెల్యేలను విచారిస్తున్నామని వెల్లడిస్తున్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యేల అనుచరులలో కొందరు బెయిల్‌పై బయటకు రాగా, మరికొందరు జైల్లోనే ఉన్నారు. రెండో విడత విచారణ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్న చర్చ సర్వత్రా ఉత్కంఠ సాగుతోంది.

● పోలీసు అదుపులో మెట్టా

సర్వేపల్లి వైసీపీ ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు, ముత్తుకూరు మండల వైసీపీ కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి అంతర్జాతీయ క్రికెట్ బుకీ కృష్ణసింగ్‌తో ఉన్న అనుబంధంపై పోలీసులు ఆరా తీశారు. ఇటీవల క్రికెట్ బెట్టింగ్‌ల కోసం విష్ణువర్ధన్‌రెడ్డి రూ.1.50 కోట్ల వరకు కృష్ణసింగ్‌కు అందించినట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీనిపై పోలీసులు ఆయన్ను అదుపులోకి తీసుకుని విచారించగా, తాను భూములు అమ్మగా వచ్చిన సొమ్మునే కృష్ణసింగ్‌కు ఇచ్చానని వెల్లడించినట్లు సమాచారం. కానీ కృష్ణసింగ్ అందించిన సమాచారం మేరకు ఈ సొమ్ము ఓ వైసీపీ నేతగా పేర్కొన్నట్లు ఆ దిశగా పోలీసులు వివరాలు రాబడుతున్నారు. ప్రస్తుతం పోలీసు టాస్క్‌ఫోర్స్‌లో ఉన్న మెట్టా నుంచి ఈ నగదు లావాదేవీలపై పూర్తి వివరాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఒక వేళ ఆ సొమ్ము ఆ నేతదని తేలితే ఆయనకు కూడా నోటీసులు జారీ చేసి విచారణకు ఆహ్వానించే అవకాశం లేకపోలేదని పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికే వైసీపీ ఎమ్మెల్యేలు ఇద్దరూ క్రికెట్ బెట్టింగ్‌లపై విచారణ ఎదుర్కొంటుండగా, మరో కొందరు నేతలకు కూడా ఈ విచారణకు సిద్ధంగా ఉండాలన్న సంకేతాలు వెలువడుతున్నాయి.

'దేశం'లో దిద్దుబాటు..

వైసీపీలో అంతర్మథనం

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో నెల రోజులుగా సాగుతున్న క్రికెట్ బుకీలు, బెట్టింగ్ రాయుళ్లు, పంటర్ల వ్యవహారాలకు రాజకీయ రంగు పులుముకుంటోంది. స్వేచ్ఛగా విచారిస్తేనే న్యాయం జరుగుతుందని టీడీపీ పేర్కొంటూ బుకీలు, బెట్టింగ్ రాయుళ్లపై వేటు వేసేందుకు రంగం సిద్ధమవుతోంది. విపక్ష వైసీపీ మాత్రం తమపార్టీలో కొనసాగుతున్న బుకీలు, బెట్టింగ్ రాయుళ్ల చర్యలపై మౌనం దాల్చుతూ పరోక్షంగా వారికి మద్దతు ఇచ్చేలా వ్యవహరిస్తూ అంతర్మథనంలో పడుతోంది. క్రికెట్ మ్యాచ్‌లు జరిగే సమయంలో జిల్లాలో రోజుకు రూ.50 కోట్ల వరకు బెట్టింగ్‌లు సాగేవని పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ వ్యవహారాల్లో అన్ని పార్టీల నేతల అనుచరులు ముఖ్య భూమిక పోషిస్తూ వచ్చారు. గత నెలలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి చేసే వరకు బుకీలు, పంటర్లు, బెట్టింగ్ రాయుళ్లు ఎవరన్నది తెలియదు. ఆ తరువాత పోలీసుల విచారణలో బెట్టింగ్‌ల చిక్కుముళ్లు ఒక్కొక్కటిగా వీడుతుండడం ప్రముఖ నేతల అనుచరులే ఇందులో భాగస్వామ్యులని తేలింది. ఎస్పీ



పీహెచ్‌డీ రామకృష్ణ క్రికెట్ బెట్టింగ్‌లు, పేకాటపై ఉక్కుపాదం మోపి రూపుమాపే విధంగా స్పెషల్ టాస్క్‌ఫోర్స్‌ను నియమించారు. ఇప్పటివరకు సుమారు 300 మందిని అరెస్టులు చేసి రిమాండ్‌కు పంపారు. వీరిలో తొమ్మిది మంది ప్రధాన బుకీలుగా గుర్తించగా, అంతర్జాతీయ క్రికెట్ బుకీ కృష్ణసింగ్ ప్రధాన సూత్రధారిగా గుర్తించి 15 రోజులపాటు విచారించి ఎంతో కీలక సమాచారాన్ని సేకరించారు. ఈ ప్రధాన బుకీలలో టీడీపీ, వైసీపీ నేతలుగా చెలామణి అయ్యేవారితోపాటు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అనుచరులుగా వ్యవహరిస్తున్న వారు ఉన్నారు. నెల రోజులపాటు జిల్లాలో క్రికెట్ బెట్టింగ్‌ల ఫీవర్ ఇరు పార్టీల నేతల్లో పట్టుకుంది.

● అంతర్మనథంలో వైసీపీ

క్రికెట్ బుకీలు, బెట్టింగ్ రాయుళ్లు, పంటర్లలో అధికంగా వైసీపీ నేతలే ఉన్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. అంతర్జాతీయ క్రికెట్ బెట్టింగ్ రాయుడు కృష్ణసింగ్ వైసీపీ నేతలతోనే హల్‌చల్ చేసేవారని తేలింది. అజ్ఞాతంలో ఉన్న కృష్ణసింగ్‌ను కూడా వైసీపీ నేతలే పోలీసులకు సరెండర్ చేయడంలో కీలకంగా వ్యవహరించారు. ఇప్పటి వరకు అరెస్టు అయిన ప్రధాన బుకీలు, సబ్ బుకీలు, పంటర్ల జాబితా పరిశీలిస్తే వైసీపీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతల అనుచరులే అధికంగా ఉన్నారు. ఇది కాకుండా నెల్లూరు నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్ యాదవ్, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలకు నోటీసులు జారీ చేసి క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారంపై విచారణకు ఆహ్వానించారు. ఈ నెల 22న జరిగిన విచారణలో కృష్ణసింగ్‌తో ఉన్న అనుబంధం తదితర అంశాలపై ప్రశ్నలు సంధించారు.



క్రికెట్ బెట్టింగ్‌లకు రాజకీయ రంగు

ఇదే కాకుండా సెంట్రల్ జైల్లో ఉన్న అల్లూరు అనిల్ కుమార్‌రెడ్డిని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ములాఖత్ నిర్వహించడం చర్చనీయాంశమైంది. సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్దన్‌రెడ్డి ప్రధాన అనుచరుడు మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి కృష్ణసింగ్‌కు ఆర్థిక సహాయం చేశాడని ఆ సొమ్ము ఎక్కడి నుంచి వచ్చిందో వెల్లడించాలంటూ టాస్క్‌ఫోర్స్ పోలీసులు విచారణ నిర్వహిస్తున్నారు. ఇలా క్రికెట్ బెట్టింగ్‌ల వ్యవహారాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు, అనుచరుల పాత్ర ఎక్కువగా ఉండడం వారినే పోలీసులు లక్ష్యంగా ఎంచుకుని విచారిస్తున్నారు. అయితే, రెండు రోజుల క్రితం నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి వైసీపీ నేతలనే లక్ష్యం చేసుకుని పోలీసులు విచారిస్తున్నారని మండిపడ్డారు. దురుద్దేశంతోనే ఎమ్మెల్యేలను విచారించారని, అధికార పార్టీ నేతల ప్రమేయం ఉన్నా పట్టించుకోవడం లేదని విచారణ తరువాత పోలీసులు క్షమాపణ చెప్పాల్సి ఉంటుందని వెల్లడించారు. ఇలా ఎమ్మెల్యేలు, ముఖ్య అనుచరులే భాగస్వామ్యులుగా ఉన్నా వీరిని రక్షించుకునే పనిలో వైసీపీ అధిష్ఠానం పడింది. ఆ పార్టీ అధినేత జగన్ స్వయంగా జిల్లా నేతలకు ఫోన్ చేసి టీడీపీ సాగిస్తున్న వేధింపులపై పూర్తి భరోసా ఇస్తున్నామని, ఎవరూ భయపడొద్దని, అవసరమైతే ఆందోళనలకు సిద్ధమేనని వెల్లడించారు. మొత్తం మీద క్రికెట్ బెట్టింగ్‌లతో వైసీపీ అంతర్మనథంలో పడినట్లు అయింది.

వేటుకు రంగం సిద్ధం

క్రికెట్ బెట్టింగ్‌లలో టీడీపీ నేతల ముఖ్య అనుచరులు సూత్ర, పాత్రధారులుగా ఉన్నారని పోలీసులు గుర్తించి కొందరిని అదుపులోకి తీసుకున్నారు. తెలుగు యువత నగర మాజీ అధ్యక్షుడు బ్రహ్మంనాయుడును పూర్తి స్థాయిలో విచారించిన తరువాత బుకీగా నిర్ధారించారు. టీడీపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు శరత్‌చంద్ర, ఆయన తనయుడు సుభాష్‌లు బుకీలుగా ఉన్నారని పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకునేలోగా పరారయ్యారు. వీరితోపాటు కొందరు ముఖ్య అనుచరులుగా ఉన్న పార్టీ సానుభూతిపరులు, పార్టీతో నేరుగా సంబంధాలు ఉన్న వారిని పార్టీ నుంచి సాగనంపాలని అధిష్ఠానం నిర్ణయించింది. ఇలా సుమారు పది మంది వరకు ఆ పార్టీ నేతలను సస్పెండ్ చేసేందుకు రంగం సిద్ధమవుతోంది. ఒకటి, రెండు రోజుల్లో అధికారిక జాబితాను జిల్లా నేతలు ప్రకటించనున్నారు. మొదట గుర్తించిన వారి వివరాలతో పార్టీలో వారి కేడర్, గుర్తింపు కార్డులు తదితర వాటిని పరిశీలన జరుగుతోంది. ఈ ప్రక్రియ పూర్తయిన తరువాత అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి సస్పెండ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. టీడీపీ ముఖ్య నేతల అనుచరులుగా ఉన్న బుకీలు, పంటర్లు, బెట్టింగ్ రాయుళ్లలో వారే సొంతంగా బెట్టింగ్‌లు నిర్వహించేవారని ఇందులో టీడీపీ ముఖ్య నేతలతో సంబంధాలు లేవన్నది పోలీసుల విచారణలో తేలినట్లు సమాచారం. కృష్ణసింగ్ ఇచ్చిన సమాచారంలో కూడా అగ్రనేతల పేర్లు వెల్లడించలేదు. ఇవన్నీ పరిగణలోకి తీసుకున్న టీడీపీ ముందస్తుగానే తమ వారిపై వేటు వేస్తే ప్రజల్లో ఈ వ్యవహారాలకు పార్టీ దూరంగా ఉంటుందన్న సంకేతాలు ఇచ్చినట్లు అవుతుందన్నది పార్టీ వర్గాల బోగొట్టా. క్రికెట్ బెట్టింగ్ విచారణను స్వేచ్ఛగా నిర్వహించాలన్న ఉద్దేశంతోనే తాము జోక్యం చేసుకోవడం లేదని జిల్లా అధ్యక్షుడు బీద రవిచంద్ర ఇటీవల మీడియా సమావేశంలో వెల్లడించారు. వైసీపీ ఈ కేసును రాజకీయం చేస్తోందని ఆరోపించారు. నిష్పక్షపాతంగా ఎస్పీ కేసులను విచారిస్తుంటే రాజకీయ రంగు పులమడం సరికాదని హెచ్చరించారు.

ముడుపు కడితే

మొక్కు తీరినట్టే

● రాపూరు వెంకట రమణయ్య, పూజారి



"అత్తల సిద్దవరం మునీశ్వర స్వామిలోని ముడుపు కడితే మొక్కు తీరినట్లే. ప్రతి శుక్రవారం ఈ ఆలయానికి భక్తులు అడవి మార్గంలో వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. చుట్టూ కొండలు, ఆహ్లాదకరమైన వాతావరణం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. సంతానం లేనివారు, దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న వారు స్వామి వారిని దర్శించుకుని, చెట్టుకు ముడుపు కడితే బాధలు తీరిపోతాయి. ఈ ఆలయానికి రోడ్డుమార్గం సక్రమంగా లేకపోవడంతో భక్తులు అవస్థలు పడుతున్నారు."



- డక్కిలి

ప్రత్యేక హోదా కోసం

వినాయకుడికి వినతి

నెల్లూరు (క్యాంపస్) : ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధించేలా బీజేపీ, టీడీపీలకు మంచి బుద్ధి ప్రసాదించమంటూ ఏపీ ప్రత్యేక హోదా విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం నెల్లూరులోని వినాయకుడి ఉత్సవ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. జేఏసీ కన్వీనర్ అంజయ్య మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తామని నాయకులు హామీలిచ్చి ఆ తర్వాత విస్మరించారన్నారు. విఘ్నేశ్వరుడు వారి మనస్సు మార్చాలని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాయిపల్లవి, వసంత, వాణి తదితరులు పాల్గొన్నారు.



ఆర్ఎంపీ, పీఎంపీలకు ప్రభుత్వ గుర్తింపు సరికాదు

● ఐఎంఏ నేతలు డాక్టర్ అనిల్, భక్తవత్సలం



మాట్లాడుతున్న ఐఎంఏ నేతలు

నెల్లూరు (వైద్యం) : రాష్ట్రంలో నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీ, పీఎంపీలు వైద్యం అందించేలా ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడం సరికాదని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, నగర ప్రధాన కార్యదర్శి డాక్టర్ భక్తవత్సలం అన్నారు. నెల్లూరులోని ఐఎంఏ హాలులో శనివారం వారు విలేఖరులతో మాట్లాడారు. 465 జీవో ప్రకారం గ్రామీణ వైద్యులకు ఆరు నెలలపాటు పారామెడికల్ శిక్షణ ఇచ్చి, మూడు నెలలు 104లో పనిచేయించి, చిన్నపాటి పరీక్ష ద్వారా గుర్తింపు సర్టిఫికెట్లు ఇవ్వడం అన్యాయమన్నారు. ఈ గుర్తింపు వల్ల ఆర్ఎంపీ, పీఎంపీలు ఎలాంటి వైద్యమైనా అందించే అవకాశం ఉంటుందని, తద్వారా ప్రజల ఆరోగ్యం తీవ్రంగా క్షీణించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఐదున్నరేళ్ల ఎంబీబీఎస్ కోర్సు చేసి ఎగ్జిట్ పరీక్ష ఉత్తీర్ణులైన వైద్యులే రోగులకు చికిత్స చేయాలని భారతీయ వైద్య మండలి నిర్ధారించినట్లు గుర్తు చేశారు. ఇందుకు విరుద్ధంగా, దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ఆర్ఎంపీ, పీఎంపీలకు గుర్తింపు ఇవ్వడంపై ఐఎంఏ రాష్ట్ర శాఖ న్యాయపోరాటానికి వెళుతున్నట్లు తెలిపారు. జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

క్రీడా పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

నెల్లూరు (క్యాంపస్) : జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా ఈ నెల 29వ తేదీ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహించే పోటీలకు ఆసక్తి గల క్రీడాకారులు దరఖాస్తు చేసుకోవాలని డీఎస్‌డీవో టీ రమణయ్య ఓ ప్రకటనలో కోరారు. 16ఏళ్లలోపు బాల బాలికలు మాత్రమే ఈ పోటీలకు అర్హులని తెలిపారు. ఖోఖో, వాలీబాల్, హకీ, కబడ్డీ క్రీడాంశాలలో నెల్లూరులోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో ఉదయం 8గంటల నుంచి పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆదే రోజు సాయంత్రం విజేతలకు బహుమతి ప్రదానం జరుగుతుందన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు 28వ తేదీ సాయంత్రం 6 గంటలలోపు స్టేడియంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. క్రీడాకారులు తమ సొంత కిట్లతో పోటీలకు హాజరుకావాలని కోరారు.

'కాస్మోటిక్' చెల్లింపులకు బ్రేక్

● 3 నెలలుగా విద్యార్థుల ఎదురుచూపు

● రూ. 32 లక్షల మేర నిలిచిన బకాయిలు

నెల్లూరు (వేదాయపాళెం) : ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలకు బ్రేక్ వేయడంతో వసతి గృహాలలోని ఎస్సీ, బీసీ విద్యార్థు లు ఇబ్బంది పడుతున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు కావస్తున్నా ఇప్పటి వరకూ ఒక్క పైసా కూడా చెల్లించలేదు. దాంతో సబ్బులు, నూనె వంటివి లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. తమ ఆవేదనను తల్లిదండ్రులకు చెప్పుకుంటున్నారు.

జిల్లాలో 32 లక్షల మేర బకాయిలు

జిల్లాలో ఎస్సీ వసతి గృహాలు 73 ఉన్నాయి. వాటిలో 45 బాలుర వసతి గృహాలలో 4,350 మంది, 28 బాలికల వసతి గృహాలలో 3257 మంది చదువుతున్నారు. బీసీ వసతి గృహాలు 79 ఉన్నయి. వాటిలో 60 బాలుర వసతి గృహాలలో 6306 మంది, 19 బాలికల వసతి గృహాలలో 2368 మంది విద్యనభ్యసిస్తున్నారు. బాలురకు నెలకు రూ.62, 7వ తరగతి బాలికల వరకు నెలకు రూ. 65, 8-10 తరగతుల వారికి రూ. 75 లెక్కన కాస్మోటిక్ చార్జీలు చెల్లించాలి. ఈ లెక్కన ఎస్సీ వసతి గృహాల విద్యార్థులకు రూ.14,93,070, బీసీ వసతి గృహాల విద్యార్థులకు రూ.16,70,196 బకాయి ఉంది.

మూడు నెలలుగా ఎదురుచూపులే

కాస్మోటిక్ చార్జీల కోసం విద్యార్థులు మూడు నెలలుగా ఎదురుచూస్తున్నారు. సెలవుల కారణంగా మేలో హాజరు ఉండదు. ఆన్‌లైన్‌లో సాంకేతిక సమస్యల వల్ల జూన్‌లో ఆ చార్జీలు విడుదల కాలేదు. జూలై, ఆగస్టుకు సంబంధించి ట్రెజరీ ద్వారా ఇప్పటి వరకూ వార్డెన్లకు చెల్లింపులు జరగలేదని అధికారులు చెబుతున్నారు. కారణాలు ఏమైనా మూడు నెలలుగా విద్యార్థులు తమ నెలవారీ ఖర్చులకు డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్నారు. చిల్లర ఖర్చుల కోసం తల్లిదండ్రులపై ఆధారపడుతున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చెల్లింపులు జరిగేలా చూడాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

సాంకేతిక సమస్యలే కారణం

ఆన్‌లైన్‌లో ఉన్న కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు చెల్లించలేక పోయాం. చెల్లింపులకు సరిపడా బడ్జెట్ ఉంది. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. సాంకేతిక సమస్యలు నివృత్తి కాగానే కాస్మోటిక్ చార్జీలు చెల్లిస్తాం.



డీ మధుసూదన రావు, డీడీ, సాంఘిక సంక్షేమ శాఖ

జీఎస్‌టీపై అవగాహన సదస్సు

కావలి(క్రైం): ఏపీ సెల్స్‌ట్యాక్స్ ప్రాక్టీసనర్స్, కన్సల్టెంట్స్ అసోసియేషన్ కావలి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జీఎస్‌టీపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు చాంబర్ ఆఫ్ కామర్స్, కావలి అధ్యక్షుడు నేరెళ్ల జ్వాలా రావు తెలిపారు. ఈ సదస్సులో ఆడిటర్, అడ్వకేట్, ఏపీఎస్ కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా జీఎస్‌టీలో మొదటి రిటర్న్ దాఖలు చేయడంతో వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రసంగించి, సలహాలు ఇస్తారన్నారు. ఈ కార్యక్రమానికి వ్యాపారులు హాజరై తమ సమస్యలను నివృత్తి చేసుకోవాలని ఆయన కోరారు.

విగ్రహాల తరలింపులో అప్రమత్తంగా ఉండాలి

కావలిరూరల్: వినాయక నిమజ్జనం సందర్భంగా ఆదివారం విగ్రహాల తరలింపులో వాహన దారులు, భక్తులు, విగ్రహ కమిటీ సభ్యులు అప్రమత్తంగా వ్యవహరించాలని రూరల్ సీఐ అశోక్‌వర్ధన్ పేర్కొన్నారు. డీఎస్పీ రాఘవ రావు ఆధ్వర్యంలో ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్‌ఐలు సిబ్బందితో పాటు మెరైన్ పోలీసులు, 30 మంది గజ ఈతగాళ్ల పర్యవేక్షిస్తున్నారు. మద్యం సేవించి వాహనాల నడిపితే కఠిన చర్యలు తప్పవన్నారు. కావలి పరిసర ప్రాంతాల నుంచి సుమారు 300 విగ్రహాలకు పైగా నిమజ్జనానికి వస్తాయని సాయంత్రం 6 గంటల లోపు మాత్రమే అనుమతిస్తామని ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నియమాలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. తుమ్మలపెంట, కొత్తసత్రం, చెన్నాయపాలెం సముద్రతీరాల్లో సూచించిన చోట వాహనాలు తరలించాలని ఆయన తెలిపారు.

ఉపాధి కార్యాలయం ఆకస్మిక తనిఖీ

జలదంకి: జలదంకి ఉపాధిహామీ కార్యాలయాన్ని ఆ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కట్టేపల్లి భవానీ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూలీలకు మస్టర్‌లు పరిశీలించారు. పని జరిగిన తేదీ నుంచి నగదు చెల్లించిన తేదీలను పరిశీలలించగా ఆలస్యంగా నగదు చెల్లించారని గుర్తించి కారణాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కూలీల బ్యాంకు ఖాతాకు ఆధార్ సంఖ్య అనుసంధానం కాకపోవడమేనని సిబ్బంది చెప్పారు. క్షేత్ర సహాయకులు కూలీల బ్యాంకుఖాతాకు ఆధార్‌సంఖ్యను అనుసంధానం చేయించాలని ఆమె ఆదేశించారు. ఏపీవో చెంచయ్య మండలంలో జరుగుతున్న పనుల వివరాలు ఆమెకు వివరించారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

కలిగిరి: గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మద్దసాని వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఆర్ అండ్‌బీ ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల్లో నాణ్యతప్రమాణాలపై అధికారులు ఉదాసీనం విడనాడాలన్నారు. పశుసంవర్థకశాఖ అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కే నర్మద, వైస్ ఎంపీపీ కొండపల్లి వెంకట్రావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

కావలిటౌన్: మదర్‌థెరిస్సా 108వ జయంతి కావలిలో శనివారం ఘనంగా నిర్వహించారు. ట్రంకురోడ్డులో ఐదులాందర్ల కూడలిలోని మదర్‌థెరిస్సా విగ్రహం వద్ద స్థానిక యువత ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. మాజీ కొపరేటివ్ హౌసింగ్ సొసైటీ చైర్మన్ అనుమలశెట్టి రామకృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించి థెరిస్సా సేవా నిరతిని కొనియాడారు. అనంతరం అందరికి మిఠాయిలు పంపిణీ చేశారు. కృష్ణమోహన్, సాయిచరణ్, సోము, రాజ, సుబ్బారావు ఐదులాందర్ల కూడలి యువత పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలోని విగ్రహ వ్యవస్థాపక కమిటీ అధ్యక్షుడు దామిశెట్టి సుధీర్‌నాయుడు ఆధ్వర్యంలో థెరిస్సా విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుత్తికొండ కిషోర్, టీడీపీ పట్టణ కమిటీ అధ్యక్షుడు అమరా వేదగిరి, రెడ్‌క్రాస్ బాధ్యులు గంధం ప్రసన్న, రవిప్రకాష్, జెవివి నాయకులు ఖాదర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో పట్టణ కమిటీ అధ్యక్షుడు అమరా వేదగిరి మదర్‌థెరిస్సా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. టీడీపీ నాయకుడు కమర్‌బాబు కేక్ కట్ చేసి అమరాకు తినిపించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు ద్రోణాదుల వెంకటరావు , పాదర్తి నాగరాజు, రవ్వా సుబ్బారావు, కమల్, సాదు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా సేవా సమితి ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు ఎం రమేష్, గౌరవ అధ్యక్షుడు దావులూరి శ్యాంసన్, ప్రధాన కార్యదర్శి గోసెల చార్లెస్, జి. జేమ్స్, రాంబాబు, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శమూర్తి థెరిస్సా

బిట్రగుంట: ప్రపంచ శాంతి, అందరు సమానమేనన్న పేదలను, రోగులను అక్కున చేర్చుకున్న మదర్‌థెరిస్సా ఈ యుగానికే ఆదర్శమూర్తి అని రాష్ట్ర యువకాపునాడు మహిళా అధ్యక్షురాలు మెతుకు రాజేశ్వరి అన్నారు. ఆమె సేవానిరతిని కొనియాడారు. బోగోలు తన స్వగృహంలో మదర్‌థెరిస్సా జయంతి సందర్భంగా థెరిస్సా చిత్రానికి రాజేశ్వరి నివాళులు అర్పించి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కావలికి చెందిన ఏటూరి రోశిరెడ్డి, గీత, స్రవంతి, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నిండు కుండలా ఫైబర్ చెక్‌డ్యాం

జలదంకి: జలదంకి మండలంలోని అన్నిగ్రామాలలో గురువారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. గురువారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై అడపాదడపా తుంపర్లు పడుతూ రాత్రికి కారుమబ్బులు కమ్మి ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈ వర్షానికి మండలంలోని సాగునీటి వనరులైన చెరువులు, వాగులు, వంకలు, నీటి కుంటల్లో స్వల్పంగా నీరుచేరింది. జలదంకి ఫైబర్ చెక్‌డ్యామ్ పూర్తిగా నిండడంతో వృథా నీరు పక్కనే నిర్మించిన సేద్యపుకుంటకు మళ్లించారు. వర్షానికి జలదంకి ఆర్టీసీ బస్టాండు ఆవరణ బురదమయమై ప్రయాణికులు లోపలికి పోలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో ప్రయాణికులు రోడ్డుపైనే ఉండిపోవాల్సి వచ్చింది. బస్టాండు ఆవరణను బాగుచేయాలని మండల ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు.



సామర్థ్య మేరకు నిండినఫైబర్ చెక్‌డ్యాం

శ్రీగణనాథం భజామ్యహం

• వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ • అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

కావలిటౌన్: వినాయక చవితి వేడుకలు కావలిలో శుక్రవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. శుక్రవారం చవితి కావడంతో పట్టణంలో ప్రధాన కూడళ్లలో, షాపింగ్ కాంప్లెక్స్‌లో తాత్కాలిక మండపాలు ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలు కొలువుతీర్చారు. ప్రత్యేక పూజలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యుద్దీపాలంకరణలలో పట్టణంఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ప్రత్యేక అలంకరణలు, సెట్టింగ్‌లు భక్తను విశేషంగా ఆకట్టుకున్నాయి. అన్నపూర్ణాక్లాత్ మార్కెట్, నవోదయ, ఉషోదయ, అరుణోదయ మార్కెట్‌లలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రత్యేక అలంకరణలు చేశారు.

రక్తదానం

జన స్నేహిత చాలెంజ్ యూత్ ఆధ్వర్యంలో రూపాయ మిద్దె కూడలి వద్ద ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహ మంటపంవద్ద శనివారం యువత రక్తదానం చేశారు. రెడ్‌క్రాస్ సహకారంతో ఈ శిబిరంలో యూత్ నాయకుడు హరినాధ రెడ్డి, హరీష్‌కుమార్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రాజేష్ రెడ్డి, భార్గవ, రెడ్‌క్రాస్ బాధ్యులు దామిశెట్టి సుధీర్‌నాయుడు, గంధం ప్రసన్న, రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



కావలి రూపాయ మిద్దె కూడలి వినాయక విగ్రహంవద్ద రక్తదానం చేస్తున్న యువత

కలుగోలమ్మ పేట మానసా సెంటర్‌లోని కలుగోళమ్మ శాంభవి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా 6వ వార్షికోత్సవ గణేష్ ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. భారీ ఎత్తున విద్యుద్దీపాలంకరణతో ఏర్పాటు చేసిన సెట్టింగ్‌లు భక్తులను కనువిందు చేస్తున్నాయి. చిన్నారులు గణేష్ విగ్రహం వద్ద సరస్వతి పూజలు నిర్వహించారు. ఎనిమిది గంటలకు దశహారతిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది. అనంతరం బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహిత వేదాంతం సత్య నృసింహ శాస్త్రి హైదరాబాద్ వారి శిష్యబృందంతో పార్వతి కల్యాణం నృత్యరూపకం భక్తులను అలరించింది. ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మలిశెట్టి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి.

కావలిరూరల్: కావలి రూరల్ మండలంలోని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి వేడుకలు నిర్వహించారు. విద్యుత్ దీపాలు, పచ్చతోరణాలతో స్వామివారి మండపాలను ముస్తాబు చేసి గజమాలలతో గణనాథుడిని ప్రత్యేకంగా అలంకరించి పూజించారు. గ్రామాల్లో పోటాపోటీగా వివిధ ఆకృతులతో తయారయిన గణపయ్య ప్రతిమలను వీధివీధినా ఏర్పాటు చేశారు. చిన్న, పెద్ద తేడా లేకుండా ఉత్సాహంగా జరుపుకునే వినాయక చవితి వేడుకల్లో ఉట్టి కొట్టే కార్యక్రమాలు, అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. రుద్రకోటలో ఏర్పాటు చేసిన వినాయక చవితి వేడుకల్లో పాల్గొన్న రూరల్ సీఐ అశోక్‌వర్ధన్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను ఉపయోగించాలని, మొక్కలు పెంచాలని ప్రజలకు సూచించారు.



కావలి వైకుంఠపురంలో యువత కేరింతలు



కావలి కచేరి మిట్టలో ఆకట్టుకుంటున్న విగ్రహం



కావలి కలుగోళమ్మ ఆలయంలో సామూహిక వ్రతం



కావలి రూరల్ : పెద్దారంలో ఉట్టి మహోత్సవం

ఆదరణ కేంద్రంలో పండ్లు, భోజనం పంపిణీ

బిట్రగుంట: రాగాల పావని జ్ఞాపకార్థం శుక్రవారం భవాని ఎడ్యుకేషనల్ సొసైటీలోని రోగులకు భోజనం, పండ్లు రాగాల పావని చారిటబుల్ ట్రస్టు అధినేత భోగిల ప్రభాకర్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పావని తనయుడు ఆధ్వర్యం వహించారు. అతడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పేదలు, అభాగ్యులపై జాలి, దయ కలిగిన ఉండాలన్నారు. మానవసేవే మాధవ సేవన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్‌రెడ్డి, శ్యాం, కిరణ్, జీవన్, రవికుమార్, మాల్యాద్రిలు, ఆదరణ కేంద్ర నిర్వాహకురాలు భవాని పాల్గొన్నారు.

దివ్యాంగుల ముంగిట ఆర్టీసీ సేవలు



దివ్యంగులకు బస్‌పాస్‌లు అందజేస్తున్న ఆర్టీసీ సిబ్బంది

కలిగిరి: స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో శనివారం ఆర్టీసీ సంస్థ, దివ్యాంగుల సేవాసంస్థలు సంయుక్తంగా ఆధ్వర్యంలో దివ్యాంగుల ముంగిట్లో ఆ ర్టీసీ సేవలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 30 మందికి పైగా దివ్యాంగులకు రాయితీ బస్ పాసులను అందించారు. ఈ సందర్భంగా దివ్యాంగులసేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు టీసీ మాల్యాద్రినాయుడు మాట్లాడుతూ ఆర్టీసీ సేవలు దివ్యాంగుల ముంగిటకు రావడం ఆనందదాయకమన్నారు. కావలి ఆర్టీసీ డిపో అసిస్టెంట్ మేనేజరు డీవీ బసవయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థ అయిన ఆర్టీసీని ప్రయాణికులు ఆదరించాలని కోరారు. ఆర్టీసీ రాయితీతో విద్యార్థులకు స్టూడెంట్ బస్‌పాస్‌లు, ఫ్యామిలీ సభ్యులందరికి కలిపి వనిత కార్డులను, వ్యాపారస్తులు, ఉద్యోగస్తులకు నెలవారీ సీజన్ పాస్‌లు అందిస్తున్నామన్నారు. వనిత, క్యాట్‌కార్డులు తీసుకున్నవారికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తున్నామన్నారు. ఆర్టీసీ రాయితీ పాసులను దివ్యాంగులు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సేవాసంస్థ సలహాదారు ఎస్‌డీ ఘనీబాషా, మండల అధ్యక్షురాలు గర్రె ప్రమీల, ఆర్టీసీ ఎన్ ఎంయూ అధ్యక్షుడు ఎస్‌కే మస్తాన్, ఈయూ సభ్యులు ఈవీ సంతోష్‌కుమార్, ఎస్‌డబ్ల్యుఎఫ్ సెక్రటరీ వైఎస్ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

15 నిమిషాల్లో పట్టాదారు పాసుపుస్తకం



రైతులకు పాస్‌పుస్తకాలు అందజేస్తున్న డీటీ అబ్దుల్ హమీద్

అల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం రైతులకోసం ప్రవేశపెట్టిన 15 నిమిషాల్లో పట్టాదారు పాసుపుస్తకజమంజూరు మండలంలో శనివారం తొలిసారిగా మంజూరు చేశారు. నార్తుఆములూరుకు చెందిన దాసరి ప్రభాకర్ తన భూమికి పట్టాదారు పాసుపుస్తకముల కోసం నార్తుమోపూరులోని మీసేవ కేంద్రంలో దాఖలు చేశాడు. ఆన్‌లైన్ ద్వారా సమాచారాన్ని తహసీల్దారు కార్యాలయానికి పంపడంతో డిప్యూటీ తహసీల్దారు అబ్దుల్ హమీద్ 15 నిమిషాల్లో పట్టాదారు పాసుపుస్తకాన్ని మంజూరు చేశారు. శనివారం ఆయన కార్యాలయంలో రైతుకు అందజేశారు. దీంతో రైతు ప్రభాకర్‌తోపాటు పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మీసేవ కేంద్రం నిర్వాహకుడు జావీద్ తదితరులు పాల్గొన్నారు.

గవదబిళ్లల పరీక్షకు నమూనాల సేకరణ

దగదర్తి: మండలంలోని మనుబోలుపాడు గ్రామంలో అంతుచిక్కని గవద బిళ్లల వ్యాధికి సంబంధించి గడ్డల నుంచి నమూనాలను శనివారం వైద్య సిబ్బంది సేకరించారు. జిల్లా క్షయ నివారణ అధికారి ఆధ్వర్యంలో రోగులను పరిక్షించి వారి వద్ద నుంచి నమూనాలు సేకరించారు. ఈ నమూనాలను ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి తరలించి అక్కడ పరీక్షలు జరిపి ఫలితాలు వచ్చిన తరువాత కారణం తెలుస్తుందన్నారు. అనంతరం రోగులకు మందులు రోజువారిగా ఎలా ఇవ్వాలనే విషయంపై ఆశా, అంగన్ వాడీ, ఏఎన్ఎంలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు శ్రీనివాస్, రామకృష్ణతో పాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

కావలిరూరల్: కావలి పరిధిలోని విద్యుత్ వినియోగదారులు ఆదివారం సెలవు దినం అయినప్పటికి విద్యుత్ కార్యాలయంలో బిల్లులు చెల్లించవచ్చని విద్యుత్ ఏడీఈ సురేష్‌బాబు శనివా రం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు బిల్లులు చెల్లించవచ్చని వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకువాలని ఆయన కోరారు.



జలదంకి : బీకే అగ్రహారంలో బొజ్జగణపయ్య



బిట్రగుంట : కడనూతలలో..



అల్లూరు : రాయాజీ వీధిలో..

అవిఘ్నమస్తు

జలదంకి: వినాయకచవితి సందర్భంగా శుక్రవారం మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో గణేశుని పూజించారు. మండలంలోని 17 పంచాయితీలలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. పూజారులకు గిరాకీ ఏర్పడింది. మండలంలో మొత్తం 100 విగ్రహాలకు పైగా ఏర్పాటు చేసినట్లు సమాచారం. మంటపాలను విద్యుద్దీపాతో అలంకరించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు, విగ్రహకమిటీలు భద్రతా ఏర్పాట్లు చూశారు.

బిట్రగుంట: బోగోలు మండలంలో గ్రామాల్లో గణేశుడి విగ్రహాలను శనివారం ప్రజలు పూజించారు. అల్లిమడుగు పంచాయతీ కడనూతల దళితవాడలో అంబేద్కర్ యూత్‌ఫోర్స్ ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద చిన్నారి ఫ్రూటి తయారుచేసిన కూరగాయల గణపతి ఆకట్టుకుంది. విశ్వనాథరావుపేట పంచాయతీ కొత్తూరు గ్రామంలో నిర్మాణంలో ఉన్న రామాలయం వద్ద అన్నసంతర్పణ, ఉట్టికొట్టే కార్యక్రమం జరిగాయి.

కొండాపురం: వినాయకచవితి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో గణనాథుడికి భక్తులు పూజలుచేశారు. బొజ్జగణపతికి ప్రీతిపాత్రమయిన కుడుములు, ఉండ్రాళ్ళు నివేదించారు. రైతులు తమ వ్యవసాయ పనులు మొదలుపెట్టే సమయంలో ఎటువంటి విఘ్నాలు కలుగకుండా, పంటలు బాగాపండి అధిక దిగుబడులు రావాలని తొలుత వినాయకుడికే పూజలు చేయడం అనాదిగా వస్తోంది. ఐదేళ్లుగా వర్షాలులేక పంటలు పండక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనీ ఈ ఏడాదయినా సకాలంలో వర్షాలు కురిపించాలని వినాయకుడిని అన్నదాతలు వేడుకున్నారు. పూజల అనంతరం పండితులు స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులకు పంచిపెట్టారు. మండలపరిధిలోని కొండాపురం, సాయిపేట పంచాయతీ కొత్తపాలెం తదితర పంచాయతీలలో వినాయకచవితి సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేయగా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

నిమంజనాలంలో అప్రమత్తంగా ఉండాలి

వినాయకుడి నిమజ్జనం సమయంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని కొండాపురం ఎస్ఐ రమేష్ బాబు మండల ప్రజలకు సూచించారు. మూడు, ఐదు, ఏడు రోజులలో జరిగే వినాయక విగ్రహ నిమజ్జన వేడుకలలో నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. వినాయకుడిని తరలించే సమయంలో వాహనాలపై వెళ్లే భక్తులకు ఎటువంటి ప్రమాదాలు సంభవించినా చూచుకునే పూర్తి బాధ్యత ఉత్తవ కమిటీ సభ్యులతేనని, ఏవైనా సంఘ వ్యతిరేక మూకలు విజృంభిస్తే క్రిమినల్ కేసులు పెట్టడానికికూడా వెనుకాడమన్నారు. ఈ వేడుకలు చిన్నారుల ఆటపాటలు, యువత కేరింతలతో ముందుకు సాగుతున్నాయి.



కొండాపురంలో గణేశ్ విగ్రహం వద్ద అన్నదానం

దగదర్తి: మండలంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గణేష్ ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఊరూరా బొజ్జ గణపతి విగ్రహాలు అధిక సంఖ్యలో ఏర్పాటు చేశారు. పార్వతీ తనయుడిని పూజించేందుకు భక్తులు అధిక సంఖ్యలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మంటపంలోని విగ్రహాలకు చేరుకున్నారు. ఏక దంతుడికి ఇష్టమైన ఉండ్రాలు, కుడుములు, తదితర పిండి వంటలు నైవేద్యంగా సమర్పించారు. అన్నసంతర్పణ, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారులు కేరింతలతో గ్రామాల్లో ఎక్కడ చూసిన పండుగ వాతావరణం నెలకొంది. దగదర్తిలో ప్రాచీనమైన విఘ్నేశ్వరస్వామి ఆలయంలో విఘ్నేశ్వరుడికి చేసిన చందన అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అధిక సంఖ్యలో భక్తులు ఈ ఆలయానికి చేరుకొని స్వామిని దర్శించి, పూజించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కలిగిరి: పిల్ల, పెద్ద, ముసలి, ముతక తేడాలేకుండా మండలంలో ఊరూరా చవితి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. చిరుజల్లులుపడుతున్నా లెక్కచేయకుండా గణనాథుల్ని గ్రామాలికి తరలించారు. చలువపందిళ్ళు, షామియానాలు వేసి గణనాథుడిని భక్తులు విశేషంగా పూజించారు. ఆలయాలవద్ద జరిగిన పూజాకార్యక్రమాల్లో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. విగ్రహాల వద్ద నిర్వాహుకులకు భక్తులకు అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. శనివారం పలుప్రాంతాల్లో తప్పెట్లు మోతల మధ్య ఉట్టి మహోత్సవం నిర్వహించారు. చిన్నారులు, యువకులతోపాటు మహిళలు ఉత్సాహంగా పాల్గొని పండుగ సంతోషాన్ని పంచుకున్నారు.

అల్లూరు : వినాయక చవితి సందర్భంగా శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడలా వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వినాయక విగ్రహాలు భక్తులతో గ్రామాలు కళకళలాడాయి. ప్రతీ ఇంట స్వామివారిని పూజించి ఉండ్రాళ్లు నైవేద్యంగా సమర్పించారు. విగ్రహాల ఎదుట భక్తులు గుంజీలు తీసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా యువకులుఉట్టి మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వమించారు. అల్లూరు రాయాజివీధిలో శనివారం సాయంత్రం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.



కలిగిరి తహసీల్దారు కార్యాలయం సమీపంలో ఉట్టి ఉత్సవంలో యువత కేరింతలు

సవరణ

తేది:25-08-2017 నాడు ఇదే పత్రికలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, అలూరు శాఖ, **బంగారునగల వేలం ప్రకటనలో తేది. 31-08-2017**న గురువారం **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి** ఆవరణలో బదులుగా ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, అల్లూరుశాఖ అని పొరపాటుగా ప్రచురించబడింది. కావున గమనించగలరు.
సం/- బ్రాంచ్‌మేనేజరు, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా అల్లూరుశాఖ

ఉండ్రాళ్లయ్యా.. నీకు దండాలయ్యా!

"దండాలయ్యా.. ఉండాలయ్య... దీవించయ్య దేవా!, ఉండ్రాళ్లయ్యా.. నీకు దండాలయ్యా" అంటూ జిల్లా ప్రజానీకం వినాయక చవితి వేడుకలను శుక్రవాం వేడుకగా, ఉత్సాహంగా జరుపుకుంది. ఊరూరా.. వాడవాడలా.. ఇంటింటా గణనాథుల ప్రతిమలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరంతోపాటు కావలి, ఆత్మకూరు, ఉదయగిరి, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట, నాయుడుపేట, వింజమూరు, కోట తదితర ప్రాంతాలతోపాటు గ్రామాల్లో చిన్న, భారీ తరహాలో వినాయక ప్రతిమలను ఏర్పాటు చేశారు. సినీ పరిశ్రమను తలపించేలా భారీ సెట్టింగ్‌లు, డిస్కో లైటింగ్‌లతో వీధలను, గణపతి వేదికలను ఎంతో అందంగా తీర్చిదిద్దారు. గణపయ్యకు ఉండ్రాళ్లు, కుడుములు నైవేద్యాలుగా పెట్టి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉత్సాహంగా ఉట్టిని ఊరేగించి, ఉట్టిని కొట్టారు. ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన తాత్కాలిక గణపతులు వద్ద ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని పూజలు చేశారు. జిల్లాలో సమృద్ధిగా వర్షాలు కురిసి, సాగు, తాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని పలువురు నేతలు గణపతిని ప్రార్థించారు. పాడి పంట, విద్యా, ఉపాధిలతోపాటు జిల్లా ప్రథమంగా రాణించాలని ఆరాధించారు.


- నెల్లూరు (సాంస్కృతికం)

● విభిన్న ఆకృతులతో కొలువు దీరిన గణపయ్యలు

● సినీ పరిశ్రమలను తలపించేలా సెట్టింగులు


● ప్రతిమల వద్ద ప్రముఖుల పూజలు


బైబై గణేశా... వాకాడు మండలం తూపిలిపాళెం తీరంలో నిమజ్జనం..


ఎంత పొడవైనా వినాయకుడో.. కావలిలో దర్శనం చేసుకుంటున్న భక్తులు



నెల్లూరు : పింగాణి గాజులతో..


నెల్లూరు : రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలని కోరుతూ వినాయక విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా విద్యార్థి జేఏసీ


వెంకటగిరి : వేరుశనగకాయలు, చాక్లెట్లతో...


నెల్లూరులో ఏడు ద్వారాల ద్వారా సెట్టింగ్...


కోవూరు: కొత్తూరు రోడ్డులో విభిన్న వినాయక విగ్రహం


నెల్లూరు : రేబాలవారివీధిలో పసుపు కొమ్ములతో..


శివగామి చేతిలో.. : పొదలకూరులోని పుట్టాయగుంటవీధిలో ఆకట్టుకున్న వినాయకుడు..


శ్రీ వేంకటేశ్వరుడి ఆకృతిలో..


ఉదయగిరిలో బొరుగుల వినాయకుడు


శివపార్వతుల మధ్య బాలగణేశుడు


గూడూరులో అన్నదానం


గణేశా ఇక సెలవు : పెన్నాలో నిమజ్జనం


సూళ్లూరుపేటలో 25 అడుగుల విగ్రహం


దగదర్తిలో విఘ్నేశ్వరుడికి చందనాలంకారం


కలువాయి రైస్‌మిల్లు సెంటర్‌లో..


హద్దు మీరితే జాగ్రత్త : నిర్వాహకులకు సూచనలిస్తున్న ఆత్మకూరు సీఐ షేక్ ఖాజావలి


చేజర్లలో రక్తదానం..


నాయుడుపేట : ముస్లిం చిన్నారుల పూజలు


మట్టి గణపతే మహా గణపతి..

నిమజ్జనానికి 500 క్యూసెక్కుల నీరు విడుదల


నిమజ్జనం కోసం విడుదల చేసిన నీటి ప్రవాహం

అనంతసాగరం: వినాయక నిమజ్జనానికి నీటి ఇబ్బందులు లేకుండా సోమశిల జలాశయం నుంచి 500 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సోమశిల నుంచి నెల్లూరు పట్టణం వర కు పెన్నా తీరప్రాంత గ్రామాల్లో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు. డెల్టాకు జలాశయం నుంచి నీటి ప్రవాహం కొనసాగుతోంది.

మతాలకు అతీతంగా..


వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న యువకులు


సూళ్లూరుపేట : ఓ హిందువు... ఓ ముస్లిం... మరో క్రిస్టియన్ యువకుడు కలసి వినాయక చవితి సందర్భంగా పర్యావరణానికి ప్రమాదం కలగకుండా మట్టి వినాయక విగ్రహాలను పూజించాలంటూ ప్రచారం చేశారు. ప్రచారమేకాదు.. పూజకు మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. ఉస్మాన్‌బాషా, శ్రీపతి రవీంద్ర, దామోదర్ పేదలు నివసించే తంగేడిదిబ్బ గిరిజన కాలనీలో శుక్రవారం గణేష్ ప్రతిమలు పంపిణీ చేశారు.

40 విగ్రహాల దాత


దక్కనూరులో నగదు అందచేస్తున్న చినబ్రహ్మయ్య

వరికుంటపాడు: మండలంలో వినాయకచవితి ఉత్సవాల నిర్వహణకు నారసింహాపురం గ్రామానికి చెందిన ప్రముఖ బిల్డర్ యర్రా చినబ్రహ్మయ్య రూ.2 లక్షల విరాళం అందజేశారు. మండలంలోని 24 పంచాయతీల్లో 40 విగ్రహాల ఏర్పాటుకు, ఒక్కో దానికి రూ.5 వేలు చొప్పున అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఆనందంగా ఉత్స వాలు నిర్వహించాలన్న ఉద్దేశంతో ఈ విరాళం అందచేశానన్నారు. కులమతాలకతీతంగా ప్రతిఒక్కరు ఉత్సవాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాకర్ల సాయిబాబు, ఏఎంసీ డైరెక్టర్ లోకసాని రవికుమార్, మార్నేని రామకృష్ణ, మండల తెలుగు యువత ఉపాధ్యక్షుడు నవీన్ తదితరులున్నారు.

బియ్యపు గింజలతో కాణిపాకం గణపతి


బియ్యపుగింజలతో గణేష్ రూపం

సూళ్లూరుపేట : కాణిపాకంలో జరుగుతున్న వినాయక బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని సూళ్లూరుపేటకు చెందిన చలువాది మల్లివిష్ణువందన బియ్యపుగింజలపై గణేష్ నామాలు లిఖించింది. వాటితో కాణిపాకం గణేష్ రూపాన్ని రూపొందించి వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ సూక్ష్మకళాకారిణి గతంలో 1.50 లక్షలు బియ్యపు గింజలపై శ్రీరామనామాలు లిఖించి రికార్డు సాధించిన విషయం పాఠకులకు విదితమే.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'


కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహార్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెస్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝారియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్‌ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, కౌష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, అరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్‌రాం దేవేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజారా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్‌ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హాకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్రవేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్స్‌లెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

ఫైబర్ సిమెంట్ బోర్డులు

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్ట్జ్ పొడి, ఇసుక, కొన్ని రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా



వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లైఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లను టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these
2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18:7 (3) 14 : 15 (4) 17:8
(5) None of these
4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business . After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11 - 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$

B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.



RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x = ₹\ 1683$

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) $= \frac{n(E)}{n(S)}$
P (getting a prize) $= \frac{10}{10 + 25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten s place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.

10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
$= 150000 \times 5 + 450000 \times 7 = ₹\ 39,00,000$
Total investment made by Lucky
$= 625000 \times 7 = ₹\ 43,75,000$
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
$= 3900000 : 4375000 : 500000\,a$
$= 156 : 175 : 20a$
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156 + 175 + 20a} \times b - 37440$
and $\frac{175}{156 + 175 + 20a} \times b - 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b = ₹\ 1,08,240$
Profit made by Jawed
$= 108240 - 37440 - 42000$
$= ₹\ 28,800$

(11-15) :

11. (5) I. $\sqrt{1225}x + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$

12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \quad \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \quad \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$

13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \quad \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \quad \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$

14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$

15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5} + \frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \quad \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2} + \frac{1}{2}} = \frac{273}{7} \quad \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- **ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: ఫస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెం టేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫీషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లీష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

ఎస్ 3 గ్రేడ్ పోస్టులు
అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బికాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బిబిఎ/ బిబిఎస్/ బిబిఎం/ బిఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబెషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల **పీజీ డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బిఇ/ బిటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్స్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in

కోవూరు టీఎంసీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన భారీ వినాయక విగ్రహం





బుచ్చిరెడ్డిపాళెం: మార్కెట్ సెంటర్లో ప్రతిష్ఠించిన విగ్రహం



ఇందుకూరుపేట: కొత్తూరు లలితాశ్రమంలో విశేష పూజలు



బుచ్చిరెడ్డిపాళెంరూరల్: జొన్నవాడలో..



కోవూరు: ఉట్టికొడుతున్న చిన్నారులు



కోవూరులో అన్నదానం నిర్వహిస్తున్న నిర్వాహకులు



ఇందుకూరుపేటలో అన్నదానం

- భక్తిశ్రద్ధతో వినాయక చవితి వేడుకలు
- ఆకట్టుకున్న విగ్రహాలు

జై..జై..గణేశ!

కోవూరు: మండల పరిధిలోని గ్రామాల్లో శుక్రవారం వినాయక చవితి వేడుకల్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్ని గ్రామాల్లో, కాలనీల్లో వినాయకుని ప్రతిమల్ని ప్రతిష్ఠించి పూజలుచేశారు. ఇనమడుగులో కొవ్వొత్తులతో, టీఎన్‌సీ కళాశాల ఎదుట యువకులు భారీ వినాయక ప్రతిమను ప్రతిష్ఠించారు. పట్టణంలో ప్రతీ కూడలిలోనూ వినాయక ప్రతిమలను ప్రతిష్ఠిం చారు. శివాజీనగర్‌లో వినాయకుని ప్రతిమ ఎదుట అన్నదానం చేశారు. వినాయక ప్రతిమల ఏర్పాటు, అమ్మకాల విషయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ఎస్సై వెంకటరావు గట్టి బందోబస్తు ఏర్పాటుచేశారు. ఎన్టీఎస్ గేటు ఎదుట ఏర్పాటుచేసిన వినాయకుని ప్రతిమ ఎదుట మాజీ శాసనసభ్యుడు, వైసీపీ నేత నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పూజ చేశారు. పలుచోట్ల యువకులు, బాలల ఉట్టి కొట్టి ఆనందం వ్యక్తం చేశారు.

విడవలూరు: వినాయక చవితి వేడుకలు మండలంలో ఘనంగా జరుగుతున్నాయి. చౌకిచర్ల, ఊటుకూరు, రామతీర్థం, ముదివర్తి, విడవలూరు, పార్లపల్లి, వావిళ్ల, దండిగుంట గ్రామాల్లో స్వామి వారికి ప్రత్యేక పూజలు



కొడవలూరు: రాజుపాళెంలో..

నిర్వహించారు. వినాయక చవితిని పురస్కరించుకుని వాడవాడల వినాయక ప్రతిమలు ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ వేడుకల్లో జడ్పీటీసీ చిమటా రమాదేవి, కోవూరు ఏఎంసీ చైర్మన్ రామిరెడ్డి విజయభానురెడ్డి, ఈస్ట్రన్ చానల్ 2 డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పాశం శ్రీహరిరెడ్డి, టీడీపీ మండలాధ్య క్షుడు బెజవాడ వంశీకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కొడవలూరు: మండలంలో వినాయక చవితి వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అన్ని గ్రామాల్లో వాడవాడలా పోటీపడి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఉట్టి మహోత్సవాలు నిర్వహించారు.

బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చిరెడ్డిపాళెంలో శుక్రవారం వినాయక చవితి వేడుకలు కనుల పండువగా నిర్వహించారు. స్థానిక పురవీధుల్లో పోటాపోటీగా గణనాథుడి విగ్రహాలు ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాళెం లోని వినాయకస్వామి ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. విగ్రహాలు ఏర్పాటు చేసిన అన్ని చోట్ల ఆయా ప్రదేశాలను విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. శనివారం సాయంత్రం యువకుల ఆనందోత్సాహాల మధ్య ఉట్టి మహోత్సవాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెంరూరల్ : వినాయకచవితి పర్వదినం సందర్భంగా మండలంలో వాడవాడలా కొలువైన గణనాథులకు రెండవరోజైన శనివారం వైభవంగా పూజలు జరిగాయి. శుక్రవారం వినాయకచవితి సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటైన గణేష్ మహరాజ్‌లకు భక్తి శ్రద్ధల మధ్య ఆయా గ్రామాల వినాయక ఉత్సవాల కమిటీల నిర్వాహకులు అధ్వర్యంలో వినాయకుడుకు పూజలు నిర్వహించి ప్రత్యేక నివేదనలు సమర్పించి భక్తులకు పంపినీ చేశారు. మండలంలోని జొన్నవాడ, పెనుబల్లి మినగల్లు, సాల్మానుపురం, రేబాల, దామరడుగు, నాగమాంబాపురం, విలియమ్స్‌పేట కాళయకాగొల్లు. కట్టుబడిపాళెం, పంచేడుతోపాటు అన్ని గ్రామాలలో వినాయకచవితి సందర్భంగా ఏర్పాటైన పలు ఆకృతులతో తయారైన గణేష్ మహరాజ్‌లు వైభవంగా ప్రత్యేక పుష్పాలంకరణతో పూజలందుకున్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు సందర్భంగా గ్రామీణ ప్రాంతాలు విద్యుద్దీపాలంకరణలో ముస్తాబయ్యాయి. వినాయకచవితి సందర్భంగా జొన్నవాడ శ్రీమల్లికార్జున స్వామి, కామాక్షితాయి ఆలయంలో ఉత్సవవరులైన వినాయకుడు శుక్రవారం రాత్రి స్థానిక భక్తజనం నడుమ జొన్నవాడ గ్రామోత్సవంలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు.

మానవతావాది మదర్‌థెరిస్సా

కోవూరు: మదర్‌థెరిస్సా గొప్ప మానవతావాది అని ఎస్సై వెంకటరావు అన్నారు. పడుగుపాడులోని నిర్మల్‌హృదయ్ చారిటబుల్ ట్రస్టు శనివారం ఏర్పాటుచేసిన మదర్‌థెరిస్సా 107 జయంతి సభలో ఆయన మాట్లాడారు. మానవులందర్నీ ప్రేమగా చూడటమే మదర్‌థెరిస్సా చూపిన మార్గమన్నారు. ఈ సందర్భంగా 60 మంది విద్యార్థులకు డిక్షనరీలు, జ్ఞాపికలు బహుకరించారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ హృదయ్ చారిటబుల్ ట్రస్టు నిర్వాహకులు దేవరాజ్‌బ్యూర్లా, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి జిల్లా కమిటీ సభ్యుడు ముసలి సుధాకర్ మాట్లాడారు.



డిక్షనరీలు అందిస్తున్న ఎస్సై వెంకటరావు

సీజేఎస్‌ఎఫ్ భూముల పరిశీలన

కొడవలూరు: మండలంలోని తలమంచి గ్రామంలో ఉన్న సీజేఎస్‌ఎఫ్ భూములను శనివారం తహసీల్దార్ బషీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తలమంచి గ్రామంలో 115 ఎకరాల సీజేఎస్‌ఎఫ్ భూములు ఉన్నాయని అందులో 15 ఎకరాలలో నిబంధనలను ఉల్లంఘించి అక్రమంగా గ్రావెల్‌ను తవ్వి తరలించి ఉన్నారని ఆయన గుర్తించారు. ఇక మీదట సీజేఎఫ్ఎస్ భూముల్లోని గ్రావెల్‌ను తరలించిన, ఆ భూములను అమ్మినా వారిపై కఠన చర్యలు తీసుకొంటామని ఆయన హెచ్చరించారు.

నేలపట్టులో వనం-మనం

దొరవారిసత్రం: మండలంలోని నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో శనివారం స్థానిక వన్యప్రాణి సంరక్షణశాఖ అటవీ అధికారులు వనం- మనం, ప్రకృతి పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. దొరవారిసత్రం బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులతో కలసి అటవీశాఖ అధికారులు ఈ కార్యక్రమం నిర్వహించారు. నేలపట్టులోని రేంజర్ కార్యాలయంలో మొక్కలు నాటారు.

మైపాడు నీటి సంఘం అధ్యక్షుడి మృతి



సుబ్బానాయుడు

ఇందుకూరుపేట : మైపాడు నీటి సంఘం అధ్యక్షుడు, నరసాపురం మాజీ సర్పంచు బట్టేపాటి సుబ్బానాయుడు (65) శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. మైపాడు నీటి సంఘ అధ్యక్షుడిగా పని చేస్తూ రైతులకు విశేషమైన కృషి చేస్తూ తీర గ్రామాలలో పలుకుబడి ఉన్న జన నాయకుడిగా గుర్తింపు పొందారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి కొనసాగిన సుబ్బానాయుడు పార్టీకి పలు సేవలందించారు. శుక్రవారం వేకువ జామున ఒక్క సారిగా వచ్చిన గుండె పోటుతో మృతి చెందారు. శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ శాసన సభ్యుడు ఆదాల ప్రభాకర్‌రెడ్డి, విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు రావిళ్ల వీరేంద్ర, మండల నాయకులు బొద్దుకూరు సుధాకర్ తదితరులు నివాళులర్పించారు.

చికిత్స పొందుతూ...

బుచ్చిరెడ్డిపాళెంరూరల్ : కాళయకాగొల్లుకు చెందిన ఓ వ్యక్తి అనారోగ్యానికి గురై ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు శనివారం బుచ్చి ఎస్సై నాగశివారెడ్డి తెలిపారు. ఈ నెల 22వతేదీన కాళయకాగొల్లు గ్రామానికి చెందిన గంధం హజరత్తయ్య (50) అనారోగ్యంతో అస్వస్థతకు గురౌడంతో చికిత్స నిమిత్తం 108 ద్వారా నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అప్పటినుంచి బాధితుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

మహిళను ఢీ కొన్న బైక్

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట టోల్‌ప్లాజా ఏపీఎల్ గ్యాస్ ఫ్యాక్టరీ మధ్య జాతీయ రహదారిపై శనివారం రాత్రి బైక్ మహిళను ఢీ కొనడంతో మహిళతోపాటు ఇద్దరు మోటారు సైకిలిస్టులకు తీవ్ర గాయాలయ్యాయి.

ప్రజలపై పెట్రో భారం

వింజమూరు: రోజురోజుకు పెట్రోలు ధరలు పెంచుతూ ప్రజలను కుంగదీస్తున్నారని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఎం.రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. శని వారం స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం క్రూడాయిల్ ధర భారీగా తగ్గినా, ప్రభుత్వం మాత్రం ధరలు పెంచుతూ వినియోగదారుల నెత్తిన భారం మోపుతోందన్నారు.

ప్రభుత్వమే ప్రజలను బాధపెడుతోంటే ఎవరికి చెప్పుకో వాలన్నారు. ఇప్పటికైనా ప్రజల సంక్షేమాన్ని కాంక్షించి ధర లను అదుపులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో టి.వెం కటేశ్వర్లయాదవ్, వై.వెంకటేశ్వర్‌రెడ్డి, బి.చెన్నార్‌రెడ్డి, వై.రామి రెడ్డి తదితరులున్నారు.

మహా గణపతిం మనసా స్మరామి

● వాడవాడలా కోలాహలంగా చవితి వేడుకలు




ఉదయగిరి బంగ్లాసెంటర్‌లో నెలకొల్పిన గణనాథుడు

ఉదయగిరి: వినాయకచవితి పండుగను పురస్కరించు కొని వివిధ గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణనాథులకు శని వారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని సిని మాహాలువీధి, యూనియన్‌రోడ్డు, మంగళకట్ట, బ్రాహ్మణ వీధి, బాలాజీనగర్, అన్నపూర్ణనగర్, యాదవపాళెం, సుద్దబా వవీధి తదితర ప్రాంతాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. యూనియన్‌రోడ్డులోని గణనాథుని వద్ద అన్నదానం చేశారు.

ఉదయగిరి రూరల్: మండలంలోని ప్రతి గ్రామంలో నిర్వాహకులు గణనాథులను ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాల్లో స్టేజీ లను ప్రత్యేకంగా అలంకరించి విగ్రహా లను ఏర్పాటు చేశారు. ఆదివారం పలు గ్రామాల్లో నిమజ్జనం చేయ మన్నారు. నిర్వాహకులు భక్తుల కోసం అన్నదాన, సాంస్కృతిక కా ర్యక్రమాలను ఏర్పాటు చేశారు.

వింజమూరు: స్థానిక యాదవ పాళెంలో అత్యంత ఎత్తయిన వి నాయక విగ్రహం ఏర్పాటు చేశారు. బంగ్లాసెంటర్, ఆర్యవైశ్య కల్యాణ మండపం తదితర ప్రాంతాల్లో గణనాథు లను ఏర్పాటు చేశారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో బొరుగులతో చేసిన వినాయకుని విగ్రహం ఆకట్టుకుంది.



ఉదయగిరి బ్రాహ్మణవీధిలో ఏర్పాటు చేసిన గణనాథుడు

వరికుంటపాడు: మండలంలోని అన్ని పంచాయతీల్లో పోటాపోటీగా వినాయక మండపాలు ఏర్పాటు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానం ఏర్పాటు చేశారు. మండపాలను రంగురంగుల విద్యుత్ దీపాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.

సీతారామపురం: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని బొజ్జ గణపయ్యలు కొలువుదీరారు. ఆయా గ్రామాల్లో మూడు, ఐదు, తొమ్మిది రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేశారు. .

దుత్తలూరు: మండలంలో ప్రతి పల్లెల్లో . శుక్రవారం వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. కొందరు మూడు, మరికొందరు ఐదు, తొమ్మిది రోజుల వరకు వి నాయకుని ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.



పెద్దిరెడ్డిపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



వింజమూరు: యాదవవీధిలో కొలువైన వినాయకుడు

పసుపు దొంగలను అరెస్టు చేయాలి



ఎంపీడీవోకు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

ఉదయగిరి: పసుపు కుంభకోణంలో దోషులను అరెస్టు చేయా లని శనివారం సీపీఎం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీవో వీరా స్వామికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా డివిజన్ కమిటీ నాయకుడు కాకు వెంకటయ్య మాట్లాడుతూ నిజమైన పసుపు రైతు లకు వెంటనే నగదు చెల్లించాలన్నారు. అవినీతిపరులను వెంటనే అరెస్టు చేసి నిధులు రాబట్టాలన్నారు. మండలంలో ఉపాధి హామీ పనులు ప్రారంభించి మరుగుదొడ్ల బిల్లులు చెల్లించాలన్నారు. వీధిదీ పాలు ఏర్పాటు చేసి కరువు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. కరువుప్రాంత రైతుల రుణాలు పూర్తిగా రద్దు చేసి, కరువు గ్రామ సభలు నిర్వహించాలన్నారు. యుద్ధ ప్రాతిపదికన తాగునీటి సమ స్యను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నా యకుడు వెంకటేశ్వర్లు, నాయబ్, మోదీన్, ప్రసాద్ తదితరులు పా ల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలు పాటించండి



స్థల పరిశీలన చేస్తున్న ఇరిగేషన్ శాఖ అధికారులు

ఉదయగిరి రూరల్: చెక్‌డ్యాం నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఇరిగే షన్ డీఈ సుజితకు మార్ పేర్కొన్నారు. శనివారం ఆయన ప ట్టణంలోని కొత్త చెరువు అలుగు వంకపై రూ.9.80 లక్ష లతో నిర్మించనున్న చెక్‌డ్యాంకు స్థల పరిశీ లన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్‌డ్యాం నిర్మా ణాల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరిం చారు. ఏఈ మాల్యాద్రి, కల్లూరి మోహన్‌రావుచౌదరి, బొజ్జా శ్రీనివా సులు, సిబ్బంది తదితరులున్నారు.

గురుకుల భవన నిర్మాణానికి భూమి పూజ

ఉదయగిరి రూరల్: గండిపాళెం గురుకుల పాఠశా లలో నూతన భవనాల నిర్మాణానికి శనివారం ఏపీఈడబ్ల్యు ఐసీ విజయకుమార్ భూమి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల భవనాలు పూర్తిగా శిథిలా వస్థకు చేరడంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా రూ.1.80 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో రెండు డార్మెటరీలు, రెండు తరగతి గదులు నిర్మించనున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా భవన నిర్మాణాలు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో తెస్తామన్నారు. నిధులు మంజూరు చేయించిన శాసనసభ్యుడు బొల్లినేని వెంకటరా మారావుకు మాజీ జడ్పీటీసీ సభ్యుడు దుగ్గిరెడ్డి గురవారెడ్డి, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య కృతజ్ఞతలు తెలి పారు. పాఠశాల చుట్టూ ప్రహరీ, ఆవరణలో సిమెంట్ రో డ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డీసీ వెంగయ్య, డీఈ సతీష్, ఏఈ అహమ్మద్, సిబ్బంది తదితరులున్నారు.



భూమి పూజ చేస్తున్న అధికారులు

ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న జేడీఏ చంద్రనాయక్

వింజమూరు: వింజమూరు, ఆత్మకూరు సబ్ డివిజన్ల పరిధిలోని ఏవోలు, ఏఈవోలు, ఎంపీఈవోలకు శనివారం ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో జేడీ చంద్రనాయక్ మాట్లాడుతూ ఖరీఫ్ సాధారణ విస్తీర్ణం, ఇప్పటివరకు సాగైన విస్తీర్ణం, మిగిలిన విస్తీర్ణాన్ని ఏఏ పంటలతో భర్తీ చేస్తారని అడిగి తెలుసుకు న్నారు. కొర్రలు, ఉలవలు, జొన్నలు, రాగులు, మొక్కజొన్న, పెసర వంటి పంటలను సాగు చేయాలన్నారు. ఎంపీఈవో లు గ్రామస్థాయిలోని రైతులకు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గుచూపేలా అవగాహన కల్పించాలన్నారు. మెట్ట పంటల్లో పెట్టుబడి తక్కువ, ఆదాయం ఎక్కువగా ఉంటుందన్నారు. కావున రైతులు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసి ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. మట్టి నమూ నాలు సేకరించి త్వరగా ల్యాబ్‌కు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జేడీఏ కార్యాలయ ఏడీఏ జే.అనిత, శాస్త్ర వేత్త పుల్లమరాజు, స్థానిక ఏడీఏ సత్యనారాయణచౌదరి, ఆత్మకూరు ఏడీఏ గోపీనాయక్, శ్రీలక్ష్మి, ఏడు మండలాల ఏవోలు, ఏఈవోలు, ఎంపీఈవోలు, సిబ్బంది తదితరులు న్నారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

సీతారామపురం: ఉపాధి పనుల రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఉదయగిరి ఏపీడీ శ్రీహరి పేర్కొ న్నారు. ఆయన శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పని ప్రదేశంలో మూడు దశల్లో ఫొటోలు తప్పనిసరిగా తీయాలని, పనుల కల్పనకు గ్రామసభ తీర్మానాలు విధిగా సేకరించాలన్నారు. ఎంబుక్‌లు, మస్టర్లు ప్రతి పనికి సంబంధించి, పంచాయతీల వారీగా వరుస క్రమంలో రూపొందించాలన్నారు. ఈ ప్రక్రియను ఈ నెలాఖరులోగా పూర్తి చేసి కూలీల సంఖ్య గణనీయంగా పెంచాలని సూచించారు. ఏపీవో నాగరాజు, ఈసీ సురేష్, టీఏలు విష్ణు, తిరుపాలు, సిబ్బంది పాల్గొన్నారు.

అప్రమత్తత అవసరం

ఉదయగిరి: అగ్ని ప్రమాదాలు సంభవిం చినపుడు అప్రమత్తంగా వ్యవహరించాలని అగ్నిమాపక అధికారి వై.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక ఏబీఎం పాఠశా లలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినపుడు ప్రాణ, ఆస్తి నష్టాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవా న్నారు. విద్యార్థులు అగ్నిప్రమాదాలపై అవగాహన పెంపొందించుకుని, తల్లిదండ్రు లకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పుల్లయ్య, వెంకటేశ్వర్లు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

కుక్కల దాడిలో దుప్పి పిల్ల మృతి



కుక్కలబారినుంచి తప్పించుకున్న దుప్పి

ఉదయగిరి: స్థానిక కృష్ణాలయం సమీ పంలో కుక్కల బారినపడి దుప్పి పిల్ల మృతి చెందింది. మరో దుప్పి వాటి బారి నుంచి తప్పించుకుని జనారణ్యంలోకి పరుగు తీ సింది. ఆవుల వీధి వాసులు అటవీ అధికా రులకు సమాచారం అందించడంతో, వారు దుప్పిని పటుకుని బండగానిపల్లి ఘాట్‌రోడ్ లోని కనంబావి సమీప అటవీ ప్రాంతాలో వదిలేశారు. దుప్పి పిల్ల కళేబరానికి పోస్టు మార్టం నిర్వహించి, దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది వెంకటేశ్వర్లు, మోహన్‌సాయి, షేక్ నాయబ్, ఖాజామ హమ్మద్, షేక్ మునీర్, అప్జల్ పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాదిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పించన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

జీఎస్‌టీ పాట్లు

- 3బీ రిటర్న్స్ సమర్పణలో వ్యాపారుల ఇక్కట్లు
- నేటికీ సమర్పించని వారు ఎందరో..
- తగ్గుతున్న ప్రభుత్వ ఆదాయం
- రిటర్న్స్ దాఖలు గడువు పూర్తి
- అడ్రస్ మార్చుకోవడంలోనూ వర్తకుల అవస్థలు

నెల్లూరు, (ఆంధ్రజ్యోతి): ఒక్కో అంశంలోకి వెళ్లే కొద్దీ జీఎస్‌టీలో కొత్త కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. నిన్నటి వరకూ రిజిస్ట్రేషన్‌లు, వేబిల్లుల విషయం లో వ్యాపారులు ఇబ్బందులు పడ్డారు. నేడు టాక్స్ రిటర్న్స్ సమర్పించడంలో మరిన్ని కష్టాలు పడుతున్నారు. ప్రస్తుతం మూడు రకాల రిటర్న్స్(3బీ రిటర్న్స్) సమర్పించాల్సి ఉంది. ఇది కొత్త విధానం కావడంతో ఏ రిటర్న్స్‌ను ఎలా సమర్పించా లో వ్యాపారులకు అర్థం కావడం లేదు. కాగా రిటర్న్స్ సమర్పించేందుకు శుక్రవారంతో గడువు ముగిసింది. దీంతో వ్యాపారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

● ఖజానాకు గండి

ఈ క్రమంలో పలువురు వ్యాపారులు గత నెల నుంచి ఇంకా రిటర్న్స్ సమర్పించలేదు. దీంతో ప్రభుత్వం ఆదాయాన్ని కోల్పోతోంది. ఇప్పటి వరకూ దేశ వ్యాప్తంగా జీఎస్‌టీ ద్వారా రూ.40 వేల కోట్లు ఆదాయం వచ్చిందని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. అయితే జీఎస్‌టీలో వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించ గలిగితే మరో రూ.10 వేల కోట్ల వరకూ ఆదాయం పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. కాగా ప్రస్తుతం మూడు రిటర్న్స్ సమర్పించడానికే పలు అవస్థలు పడుతుంటే వచ్చే నెలలో ఏకంగా ఏడు రిటర్న్స్‌ను అందజేయాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దీనికి తోడు టాక్స్ ఆడిట్‌ను కూడా సెప్టెంబర్‌లో ఫైల్ చేయాలి. ఈ నేపథ్యంలో ఇక నిరంతరం జీఎస్‌టీతో కుస్తీ పడు తుంటే మేం వ్యాపారం చేసుకునేదెలా అంటూ వర్తకులు వాపోతున్నాయి.

● ఒక్కొక్కటిగా వెలుగులోకి..

కాగా జీఎస్‌టీలోని సమస్యలు ఒక్కొక్కటిగా వెలుగుచూస్తున్నాయి. గతంలో ఒక చిరునామాతో వ్యాపారం చేస్తున్న వ్యక్తి ఇప్పుడు మరో చోటకు వ్యాపారం మారిస్తే ఆ కొత్త చిరునామాను మార్చుకునేందుకు జీఎస్‌టీలో వీలు లేకుండా పోయింది. సాధారణంగా ఎప్పుడైనా ఫర్మ్ ఒకచోట నుంచి మరో చోటకు మారిస్తే వెంటనే ఆ వివరాలను సంబంధిత ప్రభుత్వ వెబ్‌సైట్లో పేర్కొంటారు. ఇది సదరు వ్యాపారి ఎక్కడైనా బ్యాంకు లోను కోసం, ఇతర వ్యవహారాలకు అవసరమవుతుంది. అయితే ప్రస్తుతం జీఎస్‌టీ సైట్లో అడ్రస్ మార్చు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. ఈ సమస్యను పరిష్కరిం చడంలో అధికారులు విఫలమవుతున్నారు. అలానే సెజ్ డీలర్లు వారు అమ్మే సరుకుకు కస్టమ్స్ హెడ్ కింద సెస్ చెల్లిస్తున్నారు. అయితే మరో చోట ఆ సరుకును అమ్మే పరిస్థితుల్లో రెండో సారి కూడా టాక్స్ కట్టాల్సిన పరి స్థితులు ఏర్పడ్డా యని పలువురు వాపోతున్నారు. కాగా ఇప్పటికే జీఎస్‌టీలో వే బిల్లులు జనరేట్ కావడం లేదు. వెబ్‌సైట్లో ఈ సమస్య తీవ్రంగా ఉండడంతో చాలా మంది నానా అవస్థలు పడుతున్నారు. గత నెలలో వే బిల్లులు అవసరం లేకుండా సరుకును రవాణా చేసుకునే వీలు కల్పించారు. దీంతో అప్పుడు ఈ సమస్య తలెత్త లేదు. అయితే ఈ నెల నుంచి వే బిల్లు తప్పనిసరి చేశారు. కానీ జీఎస్‌టీలో మాత్రం జనరేట్ కావడం లేదు. వే బిల్లు లేకుండా రవాణా చేస్తే సంబంధిత అధికారులు పట్టుకుంటున్నారు. వ్యాపారుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఏది ఏమైనా జీఎస్‌టీ అమల్లోకి వచ్చి రెండు నెలలైనా బాలారిష్టాలు మాత్రం ఇంకా తొలగడం లేదు.

యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శివప్రసాద్


దామెర్ల శివప్రసాద్

నెల్లూరు(సిటీ) : ఆంధ్రప్రదేశ్ యూత్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నెల్లూరుకు చెందిన దామెర్ల శివప్రసాద్‌ను నియమిస్తూ ఇండియన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అమరేంద్రసింగ్ ఉత్వర్వులు జారీ చేసినట్లు డీసీసీ అధ్యక్షుడు పనబాక కృష్ణయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శివప్రసాద్ 2000 నుంచి 2004 వరకు ఎన్‌ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, 2012 నుంచి 2014 వరకు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారని, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా ఉన్న ఆయన సేవలను రాష్ట్ర స్థాయిలో వినియోగించుకునేందుకు నియామకం జరిపినట్లు తెలిపారు.

ఎంబీసీ కార్పొరేషన్‌ను న్యాయబద్ధంగా ఏర్పాటు చేయాలి

నెల్లూరు (వేదాయపాళెం) : చేతివృత్తులపై ఆధారపడి దుర్భర జీవితం అనుభవిస్తున్న వారిని అత్యంత వెనుకబడిన కులాలు(ఎంబీసీ)గా గుర్తించాలని, వారి కోసం రూ.1000 కోట్లతో న్యాయబద్ధంగా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఏపీ ఎంబీసీ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా శీనయ్య సాగర్ డిమాండ్ చేశారు. నెల్లూరులోని ఆ కమిటీ కార్యాలయంలో శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఓబీసీలను వర్గీకరించాలని కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్నారు. రాష్ట్రంలో దశాబ్దాల తరబడి ఎంబీసీ గుర్తింపు కోసం అభ్యర్థిస్తున్న 85 కులాలను పక్కన పెట్టి సంచార జాతులను ఎంబీసీలుగా ప్రకటించడం తగదన్నారు. దీనివల్ల అటు సంచార జాతులు, ఇటు ఎంబీసీల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఇలాంటి నిర్ణయాలు తీసుకునే ముందు బీసీ కులాల సామాజిక స్థితి గతులను, వారి అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకోకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఇకనైనా జీవో 17 స్థానంలో మురళీధర్, అనంతరాము కమిషన్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా ఎంబీసీలకు ప్రత్యేక కార్పొరే షన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వింజమూరు మస్తాన్‌బాబు, డీ జనార్దన్‌రాజు, పీ శుకదేవయ్య తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉపాధ్యాయులకు శిక్షణ


టీచర్లకు శిక్షణ ఇస్తున్న సీఆర్‌టీలు

నెల్లూరు (క్యాంపస్) : కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల్లోని ఉపాధ్యాయులకు శనివారం నెల్లూరులోని సుంకు చెంగన్న పాఠశాలలో శిక్షణ ప్రారంభించారు. సర్వశిక్ష అభియాన్ పీవో విశ్వనాథ్ మాట్లాడుతూ కేజీబీవీ పాఠశాలలో మొదటిసారిగా 359 మంది విద్యార్థినులు ఆంగ్ల మాధ్యమం అభ్యసిస్తున్నారన్నారు. వారి బోధనకు సంబంధించి ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. తొలిరోజు ఆంగ్లం, సాంఘిక శాస్త్రాల్లో శిక్షణ ఇచ్చామని, ఆదివారం గణితం, భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రంలో శిక్షణ ఇస్తామన్నారు. రాష్ట్ర స్థాయిలో మంచి అనుభవం ఉన్న సీఆర్‌టీలతో శిక్షణ అందిస్తున్నామన్నారు. విద్యార్థులు ఉత్తమ మార్కులు పొందేందుకు ఈ శిక్షణ ఎంతోగాను ఉపయోగపడుతుందని చెప్పారు.

జాతీయ యోగా మాస్టర్ల పరీక్షల జడ్జిగా స్వప్న


స్వప్న

నెల్లూరు (క్యాంపస్) : ఆయుష్ జాతీయ యోగా మాస్టర్ల పరీక్షలకు న్యాయమూర్తిగా జిల్లాకు చెందిన జేకే స్వప్న ఎంపికైనట్లు జిల్లా యోగా మిత్రమండలి కార్యదర్శి ప్రసన్న కుమార్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో యోగా శిక్షకురాలిగా ఉన్న జేకే స్వప్న ఈ నెల 27వ తేదీ నుంచి 31వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే యోగా మాస్టర్ల పరీక్షకు జడ్జిగా వ్యవహరిస్తారని వెల్లడించారు.

సమ్మెబాటలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు

- రేపు ఎస్ఈకి నోటీసు
- యూఏసీవీ యూనియన్ ప్రధాన కార్యదర్శి కృష్ణ


మాట్లాడుతున్న కృష్ణ

నెల్లూరు (వేదాయపాళెం) : సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత తదితర డిమాండ్ల సాధనకు సమ్మెబాట పట్టనున్నామని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీ కృష్ణ తెలిపారు. శనివారం నెల్లూరులోని సీఐటీయూ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లా డుతూసమ్మె చేస్తున్నట్లు ఇప్పటికే సీఎండీకి నోటీసు ఇచ్చామని, సోమవారం ఎస్ఈకి నోటీసు ఇవ్వనున్నామని తెలిపారు. జిల్లాలోని కార్మికులు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీఎస్ బాబు, హజరత్‌వలి, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

బంగారం, వెండి ధరలు

22 క్యారెట్స్ బంగారం

గ్రాము ధర	-	2,780
సవర (8 గ్రాములు)	-	22,240
వెండి కిలో ధర	-	42,000
వెండి గ్రాము ధర	-	42.00

చికెన్ ధరలు

వెన్‌కాబ్..

బాయిలర్ రైతు ధర	83
లేయర్	98
స్కిన్ చికెన్	137
స్కిన్‌లెస్ చికెన్	162
లేయర్ మాంసం	140

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్..

బాయిలర్ లైవ్	93
లేయర్ లైవ్	82
స్కిన్ చికెన్	152
స్కిన్‌లెస్	178
లేయర్	140

నిమ్మ ధరలు (బస్తా) గూడూరు

పచ్చివి: రూ.2,500 నుంచి రూ. 3,200 వరకు

పండ్లు: రూ.1,500 నుంచి రూ.2,000 వరకు

జలాశయాల్లో నీటిమట్టాలు

సోమశిల

పూర్తి సామర్థ్యం:	78 టీఎంసీలు
ప్రస్తుత నీటినిల్వ:	10.2 టీఎంసీలు
ఇన్‌ఫ్లో :	33460 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో :	550 క్యూసెక్కులు
ఆవిరి :	50 క్యూసెక్కులు

సంగం ఆనకట్ట

నీటిమట్టం :	-------------
కనిగిరికాలువ :	-------------
ఎడమ కాలువ :	-------------
కనుపూరు కాలువ:	-------------
బీపీఆర్ కాలువ :	------------
నెల్లూరుచెరువుకాలువ :	-----------



రంగులు వేయండి

టంగ్ ట్విస్టర్స్

1. She saw Sherif's shoes on the sofa. But was she so sure she saw Sherif's shoes on the sofa?
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3. Rhys watched Ross switch his Irish wristwatch for a Swiss wristwatch.

సూక్తి

ఆయుధాలతో
గెలవలేని దాన్ని,
చిరునవ్వుతో
గెలవగలం.
- ఎమర్సన్


జంబ్లింగ్ వర్డ్స్

1. VFIE ▸ ....
2. BSTE ▸ ....
3. TYCI ▸ ....
4. KTEI ▸ ....

జంతర్‌మంతర్

1. స్వవంభా ▸ ....
2. నంపీడ ▸ ....
3. విర్ణంస్తీ ▸ ....
4. ర్లనిక్ష్యం ▸ ....

బొమ్మ గీయండి



పదకొండేళ్లకే నవలా రచన



చిన్నారుల ఆలోచనలన్నీ.. పుస్తకాలు, స్కూలు, స్నేహితులు, ఆటలు వీటి చుట్టూనే తిరుగుతుంటాయి. పదకొండేళ్ల అమ్మాయి ఆ పరిధి దాటి ఓ పుస్తకం రాయాలని ఆలోచిస్తే? నిత్య జీవితంలో తారసపడిన మనుషులనే 'పాత్రలు' (క్యారెక్టర్లు)గా మలుచుకుంటే? వీడియోగేమ్‌లోని ఓ రాక్షస రూపమే 'విలన్'గా ఊహించుకుంటే?

'నేను పుస్తకాలు ఎక్కువగా చదువుతుంటాను. పుస్తకాలు నా ఆలోచనలను విస్తృతం చేశాయి. ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలిశాయి. ఇక కాల్పనిక నవలలు నాకో మరో కొత్త లోకాన్ని పరిచయం చేశాయి. అవన్నీ నాపైన ప్రభావం చూపాయి. ఒకానొక సమయంలో నేను ఓ కథ రాయాలని నిశ్చయించుకున్నాను. నా ఆలోచనలను ఎప్పటికప్పుడు డైరీలో రాసుకునేదాన్ని. నా స్నేహితులు, ఇంకా మా చుట్టపక్కలవాళ్లు, బంధువులు ఇలా ఎంతోమందిని స్ఫూర్తిగా తీసుకుని క్యారెక్టర్లను డిజైన్ చేసుకుంటూ వచ్చాను. నా ఇష్టాన్ని గమనించిన నాన్న నాకో కంప్యూటర్ కొనిచ్చాడు. నా మైండ్‌లో ఏ ఆలోచన వచ్చినా.. వెంటనే దాన్ని టైప్ చేసేదాన్ని. దాన్నంతా ఓ కథ రూపానికి తీసుకు వచ్చాను. ఎడిటింగ్‌లో అమ్మ నాకు సాయం చేసింది. మొత్తానికి 185 పేజీల నవలగా అది రూపొందింది. అదే 'కైరోస్- ద పర్‌సెప్షన్'. 'ఎడ్యుక్రియేషన్స్' నా నవలను పబ్లిష్ చేసింది. పుస్తకంతో పాటు, 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్, ఆథర్' అనే బిజినెస్ కార్డు కూడా ప్రింట్ చేశారు. పుస్తకం అచ్చయిన ఆనందం కంటే ఆ బిజినెస్ కార్డుపై నా పేరు చూసుకున్నప్పుడు మరెంతో ఆనందం కలిగింది. త్వరలోనే ఈ పుస్తకానికి సీక్వెల్ కూడా తీసుకు రావాలని అనుకుంటున్నాను'

- శ్రద్ధ

చిన్నారుల కోసం 'శ్రద్ధ ఎస్ ఆంగిరస్' అనే పదకొండేళ్ల చిన్నారి ఒక నవల రాసింది. తన తోటి స్నేహితులు, తాను చూసిన మనుషులే ఈ నవలలో పాత్రలుగా ప్రాణం పోసుకున్నారు. తన తొలి పుస్తకానికి 'కైరోస్- ద పర్‌సెప్షన్' అని పేరు పెట్టింది. 'కైరోస్' అనేది గ్రీకు పదం. 'ఏదో ఒకటి చేయడానికి ఇదే మంచి సమయం' అని ఆ పదానికి అర్థం. కేవలం నాలుగున్నర నెలల్లోనే శ్రద్ధ ఈ నవల రాసింది. బెంగళూరులో నివాసముండే శ్రద్ధకు పుస్తకాలు చదవడమంటే ఎంతో ఇష్టం. అన్నం తినే సమయంలో కూడా జామ్, కెచప్, పికిల్ సీసాలపై ఉండే లేబుళ్లను చదువుతుంది. అందులో ఏమేం 'పదార్థాలు' వాడతారో తెలుసుకుంటుంది. భారతదేశపు అతి పిన్న వయస్కురాలైన నవలాకారిణిగా శ్రద్ధను అందరూ అభినందిస్తున్నారు.

పేరు : శ్రద్ధ ఎస్ ఆంగిరస్
స్వస్థలం : బెంగళూరు, కర్ణాటక
అలవాట్లు : పుస్తకాలు చదవడం, రాయడం, పియానో వాయించడం.
ఈ-మెయిల్ : shraddhaaangaras@outlook.com
వెబ్‌సైట్ : shraddhasaangiras.blogspot.in



నవ్వుల్ నవ్వుల్

మంత్రి : నేను మంత్రిని అయ్యాక ఊళ్లో పేదోళ్లు ఎంతో అభివృద్ధి చెందారు.
పీఏ : అవును సార్. ఇంతకుముందు లక్ష మంది పేదోళ్లు ఉండేవాళ్లు. ఇప్పుడు రెండు లక్షలయ్యారు.

ఔనా!



● జీబ్రాలు గంటకు 60 కిలోమీటర్ల వేగంతో పరుగెత్తగలవు.
● ఏ రెండు జీబ్రాల చారలూ ఒకేలా ఉండవు.

పదాలు కనుక్కోండి

i	z	p	p	x	c	k	y	b	h	i	r	o	x	k
w	c	o	l	x	m	l	g	o	k	k	c	m	o	p
w	y	r	g	n	u	h	o	k	u	r	j	o	c	s
g	o	a	e	t	s	d	r	a	j	f	r	o	w	d
r	t	o	m	e	r	x	r	t	k	b	t	y	o	o
a	t	e	d	j	o	x	n	l	e	t	r	m	l	o
n	z	t	k	s	s	n	q	r	a	t	h	f	f	w
d	p	z	v	s	m	n	i	g	h	t	g	o	w	n
m	y	l	s	f	a	a	e	j	v	b	v	w	t	d
a	c	n	l	j	u	b	n	l	u	n	c	h	w	o

basket
brook
cloak
cottage
grandma
hood

hungry
lunch
nightgown
wolf
woods
woodsman



మీకు తెలుసా?

ప్రపంచంలోని పార్లమెంట్ భవనాల్లో ఐస్‌లాండ్‌లోది అత్యంత ప్రాచీనమైంది. దీన్ని క్రీ.శ. 930లో నిర్మించారు.



చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ
వాలులో లేను
లతలో ఉన్నా కానీ
గీతలో లేను
నదిలో ఉన్నా కానీ
మదిలో లేను
అయితే ఇంతకీ
నేనెవర్నో చెప్పగలరా?

జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. FIVE 2. BEST 3. CITY 4. KITE

జంతర్‌మంతర్ : 1. స్వభావం 2. పీడనం 3. విస్తీర్ణం 4. నిర్లక్ష్యం

చెప్పగలరా? : పాలన

తెలుగు తేజానికి ఘన స్వాగతం



ఉపరాష్ట్రపతిగా తొలిసారిగా విజయవాడ గడ్డపై అడుగుపెట్టిన వెంకయ్య బెజవాడలో అపూర్వ స్వాగతం లభించింది. గన్నవరం విమానాశ్రయం నుంచి పౌరసన్మానం నిర్వహించిన వెలగపూడి వరకూ 23 కిలోమీటర్ల మేర రోడ్లకిరువైపులా విద్యార్థులు, ప్రజలు బారులుతీరారు. వెంకయ్యనాయుడు ఉదయం 8.40గంటలకు ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు సీఎం చంద్రబాబు నాయుడు, గవర్నర్ ఈఎల్ నరసింహన్‌తో పాటు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్‌పై సీతమ్మ పాదాల వరకు ర్యాలీగా వెళ్లారు. దారి పొడవునా విద్యార్థులు స్వాగతం పలికారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనంలో వెంకయ్యనాయుడు, చంద్రబాబు, గవర్నర్ నరసింహన్‌లు సచివాలయానికి వెళ్లారు. ఘన స్వాగతంలో భాగంగా ప్రత్యేక కళాప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దాదాపు మూడు గంటల సేపు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. నగరంలో ఎక్కడ చూసిన ట్రాఫిక్ స్తంభించింది.




వెంకయ్య నాయుడుని ఆశీర్వదిస్తున్న టీటీడీ వేదపండితులు



మెమెంటో అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ

సోమశిల జలాశయానికి వరద



సోమశిల జలాశయానికి వస్తున్న వరద

అనంతసాగరం: సోమశిల జలాశయం పైతట్టు ప్రాంతాల నుంచి వరద ఉధృతి పెరిగింది. కడప జిల్లాలో భారీ వర్షాలు కురుస్తుండడంతో మూడు రోజుల క్రితం ప్రారంభమైన ప్రవాహం శనివారం రాత్రికి 33,460 క్యూసెక్కులుగా నమోదైంది. దీంతో జలాశయంలో నీటి నిల్వ 10.20 టీఎంసీలకు చేరుకుంది.. వరద ప్రవాహం ఆదివారం సాయంత్రానికి మరింత పెరగవచ్చని అధికారులు భావిస్తున్నారు.

పోటాపోటీగా నవోదయ అథ్లెటిక్స్

మర్రిపాడు: జిల్లాలోని మర్రిపాడు మండలం కృష్ణాపురం జవహర్‌నవోదయ విద్యాలయంలో శనివారం అథ్లెటిక్స్ పోటీలు ప్రారంభమయ్యాయి. ఆంధ్ర, తెలంగాణా, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల్లోని 73 విద్యాలయాల నుంచి 471 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. హైదరాబాద్, బళ్లారి, కాసంగోడ్, కొట్టాయం, మైసూర్, పుదుచ్చేరి, షిమోగాలతో పాటు పశ్చిమగోదావరి 8 క్లస్టర్ల నుంచి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేసేందుకు ఈ క్రీడలను నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు ఈ పోటీలు కొనసాగనున్నాయి. మొదటి రోజు ఉదయగిరి మేజిస్ట్రేట్ ఎం.శ్రీధర్ పోటీలు ప్రారంభించారు. మొదటిరోజు 100, 400, 600, 3000 మీటర్ల పరుగు పందాలతో పాటు ట్రిపుల్‌జంప్ పోటీలు నిర్వహించారు.



కృష్ణాపురం నవోదయ విద్యాలయంలో లాంగ్‌జంప్ పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు

నేలపట్టులో వనం-మనం



మొక్కలు నాటుతున్న విద్యార్థులు

దొరవారిసత్రం మండలంలోని నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రంలో శనివారం స్థానిక వన్యప్రాణి సంరక్షణశాఖ అటవీ అధికారులు వనం- మనం, ప్రకృతి పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు నేలపట్టులోని రేంజర్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఫిల్మ్ షో నిర్వహించి పక్షుల జీవనశైలి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో నేలపట్టు రేంజర్ రామకొండారెడ్డి, ఎఫ్ఎస్‌వో మణి, వారి సిబ్బంది పాల్గొన్నారు. - దొరవారిసత్రం

మీజిల్స్, రూబెల్లా నివారణకే ఎంఆర్ వ్యాక్సిన్

ఏఎస్‌పేట: చిన్నారులకు ప్రాణాంతకమైన మీజిల్స్, రూబెల్లా వ్యాధులు వ్యాపించకుండా నివారించడానికి ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేయించాలని ఏఎన్ఎం పద్మ తెలిపారు. శనివారం ఆమె ఏఎస్ పేటలోని ఖాజానాయబ్ రసూల్ దర్గాలో ఎంఆర్ వ్యాక్సినేషన్ చేశారు. ఈ సందర్భంగా 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. దర్గాకు విచ్చేసే యాత్రికుల పిల్లలకు, గ్రామంలోని చిన్నారులకు వ్యాక్సిన్ వేశారు. తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఆశ వలంటీర్లు, దర్గా సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

• ఇంటర్వ్యూ



మధ్యాహ్న భోజనం తయారీకి వంట గ్యాస్

హనుమయ్య , ఎంఈవో

?. పాఠశాలలన్నింటికీ వంట గ్యాస్ కనెక్షన్ మంజూరు చేశారా.

!. మండలంలో 46 ప్రాథమిక పాఠశాలలు, 4 ప్రాథమికోన్నత పాఠశాలు, 7 ఉన్నత పాఠశాలు ఉన్నాయి. 48 పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్ మంజూరైంది. రెండు రోజుల్లో ఇండేన్ గ్యాస్ సరఫరా చేయనున్నారు.

?. గ్యాస్ కనెక్షన్‌కు ఎంత డిపాజిట్ చేయాలి. ఎవరు చేయాలి.

!. నాన్ డొమెస్టిక్ కింద వంట గ్యాస్ కనెక్షన్‌కు పాఠశాల పేరు మీద రూ. 2500 డిపాజిట్ చేయాలి. అందులో రూ. 600లు భోజన నిర్వాహకులు భరించాలి. మిగిలిన రూ. 1900లు ఎస్ఎంసీ నిధుల నుంచి చెల్లించాలి

?. మండలంలో సింగిల్ ఉపాధ్యాయ పాఠశాలలు ఎన్ని ఉన్నాయి. రేషనలైజేషన్ ప్రభావం ఎలా వుంది

!. ఎస్‌వీఆర్ పురం, దువ్వూరు వెస్ట్ హెచ్‌డబ్ల్యూ, సంగం ఏడబ్ల్యూ పాఠశాలలు సింగిల్ ఉపాధ్యాయ పాఠశాలలు. రేషనలైజేషన్‌తో ఎస్‌జీటీ పోస్టులు తగ్గినా నాలుగు స్కూల్ అసిస్టెంట్ పోస్టులు పెరిగాయి.

?. మూత వేసిన పాఠశాలల్లో పిల్లలు లేకపోవడానికి కారణం ఏమిటి.

!. విద్యార్థులు లేకపోవడంతో నీలాయపాళెం, వీర్లగుడిపాడు పాఠశాలలు మూసేశాం. పిల్లలు చేరితే పాఠశాలలను పునఃప్రారంభిస్తాం.

- సంగం

దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా!

వాడవాడలా కొలువుతీరిన గణనాథులు

ఆత్మకూరు: నియోజకవర్గంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం వాడవాడలా భక్తిశ్రద్ధలతో గణనాథులను కొలువుతీర్చారు. ఆత్మకూరు మండలంలో 65 మండపాలు ఏర్పాటు చేయగా, పట్టణంలో పంటవీధి, ప్రియదర్శినినగర్, అరుంధతీయపాళెం, ఎస్టీకాలనీ, తదితర ప్రాంతాల్లో 20 విగ్రహాలను ఏర్పాటు చేశారు. శనివారం గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఆదివారం జరిగే నిమజ్జనానికి నిర్వాహకులు సన్నద్ధమవుతున్నారు. పలు గ్రామా ల్లో నిర్వహించిన ఉట్టి ఉత్సవంలో చిన్నా, పెద్దా ఉత్సాహంగా ఉత్సాహంగా పాల్గొన్నారు.



చిలకలమర్రిలో ఏర్పాటు చేసిన భారీ విగ్రహం

మర్రిపాడు: మండలంలో వాడవాడలా వినాయకుని విగ్రహాలను ప్రతిష్ఠించి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పలు గ్రామాల్లో మండపాల వద్ద అన్నదానం, పండరీ భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఉభయకర్తలు, యువత ఆధ్వ ర్యంలో ఉత్సవాలను వైభవంగా చేపడుతున్నారు. శనివారం ఉట్టి ఉత్సవం నిర్వహించారు.

చేజర్ల: మండలంలో శుక్ర వారం యువత పోటాపోటీగా వినాయక మండపాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహిం చారు. అన్నదానం చేశారు. పలు గ్రామాల్లో శనివారం విగ్రహాలను నిమజ్జనం చేశారు. గణపతి బప్పా మోరియా అంటూ వసంతోత్సవాలు, ఉట్టికొట్టే కార్య క్రమాలను నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో గణనాధు ని వద్ద ప్రసాదంగా ఏర్పాటు చేసిన లడ్డూ వేలం వేశారు.

అనంతసాగరం: మండలం లోని అన్ని గ్రామాల్లో వినాయక మండపాల వద్ద అన్నదానం చేశారు. పలు చోట్ల ఉట్టి మహోత్స వం నిర్వహించారు. అనంత సాగరంలో శుక్రవారం రాత్రి నిర్వ హించిన పాటకచేరీ అలరించింది.

ఏఎస్‌పేట: ఏఎస్‌పేటతో పాటు అనుమసముద్రం, గండువారిపల్లి, చిరమన, హసనాపురం, కావలియడవల్లి, తదితర గ్రామాల్లో ఘనంగా గణేష్ ఉత్సవాలు నిర్వహిం చారు. బొజ్జగణపయ్యకు ఇష్టమైన పలు రకాల పండ్లను నైవేద్యంగా సమర్పించారు. గ్రీస్‌పోల్, ఉట్టి కార్యక్రమాలు నిర్వహించగా యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సంగం: మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడు కలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామాలల్లో యువకులు పోటాపోటీగా విగ్రహాలను ఏర్పాటు చేసి సుందరంగా విద్యుత్‌దీపాలంకరణ చేశారు. శనివారం మధ్యాహం ఉట్టి ఉత్సవం నిర్వహించారు. ఈ ఉట్టి కొట్టేందుకు యువకులు పోటీపడ్డారు.



ఆత్మకూరులోని పంటవీధిలో కొలువుదీరిన వినాయకుడు




సంగంలో పూజలందుకుంటున్న గణనాథుడు



ఆదురుపల్లిలో వినాయకుని ఊరేగింపు



మర్రిపాడులో పూజలు చేస్తున్న భక్తులు



అనంతసాగరంలో గణనాథుడు



కావలియడవల్లిలో పూజలు చేస్తున్న మాల్యాద్రినాయుడు

ప్రశాంతంగా నిమజ్జనం

ఆత్మకూరు: చవితి వేడుకల ముగింపు సందర్భంగా నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకునేలా కమిటీ సభ్యులు దృష్టి సారించాలని సీఐ షేక్ ఖాజావలి కోరారు. శనివారం ఆయన పట్టణంలోని విగ్రహాలను పరిశీలించి కమిటీ సభ్యులతో మాట్లాడారు. నిమజ్జనం కార్యక్రమంలో మద్యం సేవించి అల్లర్లు చేయడం, విగ్రహాల తరలింపునకు ఆటంకం కలిగించడం లాంటి చర్యలు సహించబోమన్నారు. నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

నాగలవెల్లటూరులో రక్తదాన శిబిరం

చేజర్ల: నాగలవెళ్ళటూరు గ్రామంలో నేస్తం ఫౌండేషన్, ఆనం యువసేన ఆధ్వర్యంలో వినాయకచవితి సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామంలోని ఉత్తరపువీధి యువత ఆధ్వర్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేయగా, 75 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల యువత ఉపాధ్యక్షుడు తిరుపతి మాట్లాడుతూ రక్తదానంపై అపోహలు మానుకోవాలన్నారు. యువత చైతన్యవంతు లైతేనే సమాజం మారుతుందన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

అనంతసాగరం: నిమజ్జనం సందర్భంగా నిబంధనలు ఉల్లం ఘిస్తే చర్యలు తప్పవని ఆత్మకూరు సీఐ ఖాజావలి హెచ్చ రిం చారు. శనివారం అనంతసాగరం చెరువు, సోమశిల జలాశయాన్ని పరిశీలించి నిమజ్జన ఏర్పాట్లపై పోలీసులకు సూచనలు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కమి టీలే పూర్తి బాధ్యత వహించి నిమజ్జనం చేపట్టాల్సి ఉందన్నారు.

అదనంగా 1,471 పక్కా ఇళ్లు

ఆత్మకూరు: కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హౌసింగ్ ఫర్ ఆల్ పథకం కింద మున్సిపాలిటీకి నూతనంగా 1,471 పక్కాగృహాలు మంజూరయ్యాయని మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు తెలిపారు. పక్కాగృహాలు నిర్మించుకునేందుకు స్థలం కలిగి, ఎంపికైన లబ్ధిదారుల స్థలాలను పరిశీలించి రెవెన్యూ, మున్సిపల్, హౌసింగ్ అధికారులు అక్కడికక్కడే పొజిషన్ సర్టిఫికేట్లు అందజేస్తారన్నారు. ఇప్పటికే ఆత్మకూరు మున్సిపాలిటీలో మొదటి విడతగా జీ+3 అపార్ట్‌మెంట్ గృహనిర్మాణ పథకం కింద స్థలం లేనివారికి 1,028 పక్కాగృహాలు కేటాయించగా, నాగార్జున కన్‌స్ట్రషన్ వారు పనులు మొదలుపెట్టారన్నారు. రెండవ విడతగా 275 గృహాలు మంజూరయ్యాయని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

నిమజ్జనానికి తప్పని నీటి కష్టాలు

సంగం: పెన్నానది ఎండిపోవడంతో వినాయక నిమజ్జనానికి నీటి కష్టాలు తప్పేట్లులేవు. సంగంలో సుమారు 20 విగ్రహాలను ప్రతిష్టించారు. వీటితోపాటు మండలంలోని తరుణవాయి, కొరిమెర్ల, తలుపూరుపాడు, చెన్నవరపాడు, నీలాయపాళెం, పెరమన, కోలగట్ల, ఏఎస్‌పేట మండలంలోని శ్రీకొలను, హసనాపురం జోలగుంటపల్లి తదితర గ్రామాల్లో వందలాది విగ్రహాలను ప్రతిష్టించారు. మూడవ రోజు పూజలనంతరం ఈ విగ్రహాలను ప్రతి ఏడాది సంగం పెన్నానదిలో నిమజ్జనం చేస్తారు. వినాయక నిమజ్జనాన్ని దృష్టిలో ఉంచుకుని సంగం ఆనకట్ట వద్ద సుమారు 4 అడుగుల మేర నీటిని నిల్వ చేశారు. కానీ, నెల్లూరులో విగ్రహాల నిమజ్జనం నిమిత్తం ఆ నీటిని క్రిందకు విడుదల చేయాల్సి వచ్చింది. దీంతో సంగం ఆనకట్ట వద్ద ఒక్క అడుగుకూడా నీళ్లు లేకుండాపోయాయి. సోమశిల జలాశయం నుంచి సంగం ఆనకట్టకు నీటిని విడుదల చేస్తే తప్ప సమస్య పరిష్కారమయ్యే అవకాశం లేదు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



నీళ్లు లేక వెలవెలపోతున్న పెన్నానది

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

ఉదయగిరి: అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు అప్రమత్తంగా వ్యవహరించాలని అగ్నిమాపక అధికారి వై.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక ఏబీఎం పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు అగ్నిప్రమాదాలపై అవగాహన పెంపొందించుకుని, తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పుల్లయ్య, వెంకటేశ్వర్లు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

పేరులోనే ఆదర్శం

అన్నీ సమస్యలే..!

- మౌలిక సౌకర్యాలు కరువు
- తాగునీటి సమస్య తీవ్రం
- అవస్థల్లో విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు



మౌలిక వసతులకు నోచుకోని నందవరం మోడల్‌పాఠశాల

మర్రిపాడు: విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతున్నా, మౌలిక సౌకర్యాల కల్పనలో మాత్రం విఫలమవుతోంది. పేదవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ఉన్నతాశయంతో ప్రారంభించిన మోడల్ పాఠశాలలు సైతం ఈ సమస్యలతో సతమతమవుతున్నాయి. ఈ పరిస్థితి ఉన్నతాధికారులకు తెలిసినా పట్టించుకోకపోవడం దారుణమని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. మర్రిపాడు మండలం నందవరం గ్రామంలో గతంలో ఆర్థిక శాఖమంత్రిగా ఉన్న ఆనం రామనారాయణరెడ్డి కృషితో మోడల్ పాఠశాలను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం పాఠశాలలో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు 320 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. పాఠశాలలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. బోరు నీరు ఉప్పగా ఉండడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. తరగతి గదుల్లో విద్యార్థులకు బెంచీలు లేకపోవడంతో నేలపైనే కూర్చుంటున్నారు. పలు గదుల్లో కనీసం బ్లాక్‌బోర్డులు కూడా లేవు. పాఠశాల నిర్మాణం చేజిక్కించుకున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో చాక్‌పీస్‌ల కోసం అదనంగా నెలకు రూ.500 నుంచి రూ.600ల వరకు అవుతోందని ఉపాధ్యాయులు చెబుతున్నారు దీంతో పాటు పాఠశాలకు ప్రహరీగోడ కూడా నేటికీ నిర్మించలేదు. పాఠశాలకు ఇరువైపులా రహదారులు ఉండడంతో, వాహనాల రొద కారణంగా విద్యార్థులు పాఠ్యాంశాలను వినే పరిస్థితి లేదు. బాలికలకు హాస్టల్ సౌకర్యం కూడా లేకపోవడంతో, పాఠశాలకు వచ్చి వెళ్లేందుకు నానాఅవస్థలు పడుతున్నారు. పేరుకే ఆదర్శపాఠశాల, కనీస సౌకర్యాలను కల్పించడంలో ఆదర్శం చూపడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత విద్యాశాఖాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆదర్శపాఠశాలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు.



నేలపైనే కూర్చుని పాఠాలు వింటున్న విద్యార్థులు

చినుకుపడితే బురదే!

ఏఎస్‌పేట: చిన్నపాటి వర్షాలకే మండలంలోని పలు గ్రామాల రహదారులు అధ్వానంగా తయారవుతున్నాయి. ఏఎస్‌పేట బస్టాండ్ సెంటర్ నుంచి ప్రభుత్వ కార్యాలయాలకు, గండువారిపల్లి, పందిపాడు గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి గుంతలమిట్టలతో బురదమయమైంది. ఈ మార్గంలో ప్రజలు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. చౌటభీమవరం నుంచి ఆత్మకూరు-వింజమూరు ప్రధాన రహదారికి వెళ్లే రోడ్డు, పెద్దఅబ్బీపురం నుంచి మెయిన్‌రోడ్డుకు వెళ్లే రహదారి, కావలియడవల్లి నుంచి సంగం రహదారికి వెళ్లే రోడ్డు మార్గం, గుంపర్లపాడు ప్రధాన రహదారి, ఇలా పలు గ్రామాలకు వెళ్ళే రహదారులతో పాటు అంతర్గత రోడ్లలో సిమెంట్, తారురోడ్లు లేకపోవడంతో చిన్నపాటి వర్షం కురిసినా రోడ్లు అధ్వానంగా మారుతున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలకు అవస్థలు తప్పడం లేదు.

సంగం: జండాదిబ్బ గ్రామంలో చిన్నపాటి వర్షానికే వీధులన్నీ బురదమయమయ్యాయి. అరవపాళెం, జండాదిబ్బ గ్రామాల మధ్య ఉన్న గ్రావెల్ రోడ్డు ఇటీవలి కాలంలో గుంతలమయమైంది. గురు, శుక్రవారం రాత్రి కురిసిన చిన్నపాటి వర్షానికి ఈ గుంతల్లో నీళ్లు నిలిచి, అధ్వానంగా మారింది.

సంగం మెయిన్ బజార్‌లోని సిమెంట్ రహదారికి ఇరువైపులా ఉన్న మట్టి రోడ్డుపైకి రావడంతో మట్టిరోడ్డును తలపిస్తోంది. బుధవారం కురిసిన వర్షానికి ఈ రోడ్డు బురదమయమైంది. దీంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు.



గుంపర్లపాడులో అధ్వానంగా ప్రధానరహదారి



సంగం(మట్టి రోడ్డును తలపిస్తున్న సిమెంటు రోడ్డు

గాలిగోపురం శంకు స్థాపనకు ఏర్పాట్ల పరిశీలన



శివాలయాన్ని పరిశీలిస్తున్న బీఎస్‌సీపీఎల్ ప్రతినిధులు

సంగం: మండల కేంద్రంలోని సంగమేశ్వరాలయంలో గాలిగోపురం పునరుద్ధరణ పనులకు బీఎస్‌సీపీఎల్ కంపెనీకి చెందిన ఇంజనీర్లు శనివారం పరిశీలించారు. గాలిగోపురం నిర్మాణానికి పారిశ్రామికవేత్త బొల్లినేని శ్రీనయ్యనాయుడు ముందుకు వచ్చిన విషయం విదితమే. ఈ నెల 31న పనులను ప్రారంభించనుండడంతో వారి కంపెనీ ప్రతినిధులు బాబునాయుడు ఏర్పాట్లపై చర్చించారు. ఆయన వెంట స్థానిక నాయకుడు రవీంద్రరెడ్డి ఉన్నారు.

కుక్కల దాడిలో దుప్పి పిల్ల మృతి

ఉదయగిరి : స్థానిక కృష్ణాలయం సమీపంలో కుక్కల బారినపడి దుప్పి పిల్ల మృతి చెందింది. మరో దుప్పి వాటి బారి నుంచి తప్పించుకుని జనారణ్యంలోకి పరుగు తీసింది. ఆవుల వీధి వాసులు అటవీ అధికారులకు సమాచారం అందించడంతో, వారు దుప్పిని పటుకుని బండగానిపల్లి ఘాట్‌రోడ్‌లోని కనంబావి సమీప అటవీ ప్రాంతాలో వదిలేశారు. దుప్పి పిల్ల కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించి, దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అటవీ సిబ్బంది వెంకటేశ్వర్లు, మోహన్‌సాయి, షేక్ నాయబ్, ఖాజామహమ్మద్, షేక్ మునీర్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు



కుక్కల బారి నుంచి తప్పించుకున్న దుప్పి

ధ్యానంతో అనారోగ్యం దూరం

- సీనియర్ పిరమిడ్ మాస్టర్ డాక్టర్ సుబ్రమణ్యం

ఆత్మకూరు: ధ్యానసాధన ద్వారా రోగాలు దూరమవుతాయని, మనిషిలో ప్రశాంతత పెరిగేకొద్దీ అతని విజయాలు, శక్తి సామర్థ్యాలు పెరుగుతాయని సీనియర్ పిరమిడ్ మాస్టర్లు డాక్టర్ సుబ్రమణ్యం, విశాఖపట్నం చెందిన నందా ప్రసాద్ తెలిపారు. స్థానిక షిర్డీసాయి పిరమిడ్ కేంద్రంలో ఉచిత ధ్యాన శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవిత లక్ష్యాలు, నమ్మకాలు, ఆలోచనలు, సంకల్పాలు తదితర అంశాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. మితిమీరిన వ్యామోహం, మమకారం మనశ్శాంతి లేకుండా చేస్తాయన్నారు. ఎప్పటికప్పుడు పాత ఆలోచలను, నమ్మకాలను విడిచిపెట్టినప్పుడే మార్పు సాధ్యపడుతుందన్నారు. బుద్ధ భగవానుడి అష్టాంగమార్గం మనశ్శాంతికి, ముక్తికి మంచి మార్గమన్నారు. మనశ్శాంతి పొందాలంటే మనస్సును సాత్వికగుణంలో ఉంచుకోవాలని, అందుకు ధ్యానం ఒక్కటే మార్గమని తెలిపారు. ధ్యానంతో బుద్ధిబలం పెరగడంతో పాటు శరీరంలో నాడీశుద్ధి జరిగి రోగాలు దూరమవుతాయన్నారు. ధ్యానసాధకులు సజ్జనసాంగత్యంతో పాటు ఆత్మవిజ్ఞాన పుస్తకాలు ఎక్కువగా చదవాలన్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి శాఖాహారం ఉపయుక్తమని తెలిపారు. సర్వజీవులను ప్రేమతో, కరుణతో ఆధరించి జీవహింసను రూపుమాపేందుకు ధ్యానసాధకులు కృషి చేయాలని కోరారు. సీనియర్ పిరమిడ్ మాష్టర్లు జె.శ్రీనివాసులు, పామూరి పవన్, ధ్యానసాధకులు పాల్గొన్నారు.

గురుకుల భవన నిర్మాణానికి భూమి పూజ

ఉదయగిరి రూరల్: గండిపాళెం గురుకుల పాఠశాలలో నూతన భవనాల నిర్మాణానికి శనివారం ఏపీఈడబ్ల్యూఐసీ వి జయకుమార్ భూమి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపగా రూ.1.80 కోట్లు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో రెండు డార్మెటరీలు, రెండు తరగతి గదులు నిర్మించనున్నట్లు తెలిపారు. వీలైనంత త్వరగా భవన నిర్మాణాలు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో తెస్తామన్నారు. నిధులు మంజూరు చేయించిన శాసనసభ్యుడు బొల్లినేని వెంకటరామారావుకు మాజీ జడ్పీటీసీ సభ్యుడు దుగ్గిరెడ్డి గురవారెడ్డి, మాజీ ఎంపీటీసీ పాముల రమణయ్య కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల చుట్టూ ప్రహారీ, ఆవరణలో సిమెంట్ రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ డీసీ వెంగయ్య, డీఈ సతీష్, ఏఈ అహమ్మద్, సిబ్బంది తదితరులున్నారు.



భూమి పూజ చేస్తున్న అధికారులు

సబ్సిడీ రుణాల లబ్ధిదారుల ఎంపికలో నాయకులు బిజీ

చేజర్ల: మండలంలో రెండు రోజుల క్రితం నిర్వహించిన సబ్సిడీ రుణాల ఇంటర్వ్యూలకు సంబంధించి లబ్ధిదారుల తుదిజాబితా తయారైంది. ఆయా గ్రామాల నాయకుల సమక్షంలో ఎంపిక చేసిన అర్హుల జాబితాను అధికారులు బ్యాంకర్లకు అందజేయనున్నారు. దీంతో శనివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు నాయకులతో పాటు అధికారుల హడావుడి కనిపించింది.

అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం

ఉదయగిరి: అగ్ని ప్రమాదాలు సంభవించినపుడు అప్రమత్తంగా వ్యవహరించాలని అగ్నిమాపక అధికారి వై.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం స్థానిక ఏబీఎం పాఠశాలలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రాణ, ఆస్తి నష్టాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు అగ్నిప్రమాదాలపై అవగాహన పెంపొందించుకుని, తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పుల్లయ్య, వెంకటేశ్వర్లు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

సీతారామపురం: ఉపాధి పనుల రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలని ఉదయగిరి ఏపీడీ శ్రీహరి పేర్కొన్నారు. ఆయన శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. పని ప్రదేశంలో మూడు దశల్లో ఫొటోలు తప్పనిసరిగా తీయాలని, పనుల కల్పనకు గ్రామసభ తీర్మానాలు విధిగా సేకరించాలన్నారు. ఎంబుక్‌లు, మస్టర్లు ప్రతి పనికి సంబంధించి, వరుస క్రమంలో రూపొందించాలన్నారు.

బాలసదనం విద్యార్థులకు చేయూత

గూడూరు: స్థానిక బాలసదన్‌లో నారాయణ ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ విద్యార్థుల ఆధ్వర్యంలో చేయూత కార్యక్రమం నిర్వహించి విద్యార్థినులకు దుస్తులను పంపిణీ చేశారు. కళాశాల మేనేజింగ్ సెక్రటరీ వినయ్‌కుమార్ మాట్లాడుతూ వి ద్యార్థులలో సేవా తత్వాన్ని పెంపొందించేందుకు సామాజిక బాధ్యతను పెంచేందుకు ఈ తరహా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు సేకరించిన విరాళాలతో బాలసదనంలో చదివే బాలికలకు దుస్తులు, విద్యాసామగ్రి, పండ్లు అందజేశారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరక్టర్ డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, ప్రిన్సిపాల్ పరమేశ్వరరావు పాల్గొన్నారు.

గణపతి బప్పా మోరియా..


గూడూరులో కొలువుదీరిన వినాయడు

- వాడవాడలా విగ్రహాల ఏర్పాటు

గూడూరు: ఓ బొజ్జ గణపయ్య.. నీ బంటు నేనయ్యా అంటూ భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పండుగను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. వేకువజాము నుంచే వివిధ కూడళ్లలో విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహాలు, పూజాసామగ్రి, పత్రి, గొడుగులు, పండ్లు, పూలు కొనుగోలు కోసం ప్రజలు రోడ్ల మీదకు వచ్చారు. దీంతో పాతబస్టాండు, కుమ్మరివీధి సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, మాళవ్యనగర్ సెంటర్, మార్కెట్ సెంటర్లలో రద్దీ నెలకొంది. ఈ పర్యాయం వినాయక పూజాసామగ్రి, విగ్రహాలు త్వరితగతిన అమ్ముడయ్యాయి. ఇళ్ల వద్ద వినాయకుడికి పూజలాచరించి అనంతరం వివిధ కూడళ్లలో ప్రతిష్ఠించిన విగ్రహాలను దర్శించుకున్నారు. ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పాతబస్టాండు, మాళవ్యనగర్, తూర్పువీధి, రాజావీధి తదితర ప్రాంతాలలో ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. చైర్‌పర్సన్ పొనకా దేవసేన, పొనకా శివకుమార్‌రెడ్డి దంపతులు మాళవ్యనగర్ ప్రాంతంలో వినాయక విగ్రహాలను దర్శించుకుని పూజలు చేశారు. సాయిసత్సంగ నిలయంలో హిందూ ధర్మ పరిరక్షణ ట్రస్ట్ జిల్లా కోఆర్డినేటర్ కోట సునీల్‌కుమార్ వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అశోక్‌నగర్, నరశింగరావు పేట, తూర్పువీధి, గమళ్ల పాళెం, జనార్దన్‌రెడ్డికాలనీ, సత్రపువీధి, ఐసీయస్ రోడ్డు, దూర్జటినగర్, ముత్యాలపేట, నమాజ్‌కట్ట, రాణిపేట, కోనేటిమిట్ట, అరుంధతీయపాళెం తదితర కూడళ్లలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. తూర్పువీధిలోని వినాయక దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో వైభవంగా వినాయక గ్రామోత్సవం నిర్వహించారు. మాళవ్యనగర్‌లో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద శనివారం భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద లడ్డూలను పెద్దసైజులో తయారు చేసి వేలంపాటలు నిర్వహించి భక్తులు ప్రసాదంలా స్వీకరించేందుకు సిద్ధం చేశారు. పలుచోట్ల విగ్రహాలను మొదటి రోజే నిమజ్జనానికి తరలించగా, భారీ విగ్రహాలను మాత్రం 3, 5, 7, 9వ రోజు నిమజ్జనం చేసేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు.


మాళవ్యనగర్‌లో ప్రత్యేక పూజలు చేస్తున్న చైర్‌పర్సన్ దంపతులు

గూడూరురూరల్: మోదుగులవనంలోని అడవిలో వినాయక స్వామి దర్శనార్థం భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. స్వామి వారికి పల్లకీ సేవ నిర్వహించారు. విందూరు, చెన్నూరు, తిప్పవరప్పాడు, నెల్లటూరు, దివిపాళెం, బొంతల గిరిజన కాలనీ తదితర గ్రామాల్లో విగ్రహాలను నెలకొల్పి విశిష్ట పూజలు నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.


పాతబస్టాండు వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

చిల్లకూరు: మండలంలో వినాయకచవితి వేడుకలు ఘనంగా జరిగాయి. భారీ విగ్రహాలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పిల్లలు, పెద్దలు సందడిగా నృత్యాలు చేశారు. పలు కూడళ్లలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణ ఆకర్షణీయంగా నిలిచింది. చిల్లకూరులో భారీ గణపతి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.


సాయి సత్సంగ నిలయంలో గణపతి పూజలు చేస్తున్న కోట సునీల్‌కుమార్


చిల్లకూరు: దళితవాడలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం


గూడూరురూరల్: అడవిలో వినాయకుడి ఆలయం వద్ద పల్లకీ సేవ


వినాయకుడి గ్రామోత్సవం

ఐటీఐలో ప్రవేశానికి రేపటితో గడువు పూర్తి

కోట: మండలంలోని చిట్టేడు ఐటీఐ కళాశాలలో ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, వెల్డర్, సీపీవో కోర్సులలో చేరేవారికి దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 28వ తేదీ అఖరు రోజని ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు శనివారం తెలిపారు.

వచ్చేది జగనన్న పాలన : కాకాణి

గూడూరు(రూరల్): ఏపీలో 2019లో జరిగే ఎన్నికలలో వైసీపీ విజయకేతనం ఎగురవేయడం ఖాయమని, పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన వస్తుందని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, సర్వేపల్లి ఎమ్మెల్యే కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం రాత్రి స్థానిక పీవీఆర్ కల్యాణ మండపంలో నియోజకవర్గ వైసీపీ ప్లీనరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు జగన్మోహన్‌రెడ్డి ప్రకటించడంతో టీడీపీ వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయన్నారు. గూడూరులో వైసీపీకి ఆదరణ రోజురోజుకు పెరుగుతుందన్నారు. నవరత్నాలు ప్రతి ఇంటికి చేరవేసేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మేరిగ మురళీధర్, నేదురుమల్లి పద్మనాభరెడ్డి, గోపాల్‌రెడ్డి, నాశిన నాగులు, బొమ్మిడి శ్రీనివాసులు, చోళవరం గిరిబాబు, మగ్దూం, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి

ఉచితంగా మట్టి వినాయక ప్రతిమల పంపిణీ


మట్టి ప్రతిమలు అందజేస్తున్న రాజేంద్రప్రసాద్


మాళవ్యనగర్‌లో మట్టి ప్రతిమలను అందజేస్తున్న శ్రీభారతి నవనిర్మాణ సమితి సభ్యులు

గూడూరు(టౌన్): పర్యావరణ పరిరక్షణకై వినాయక చవితి నాడు మట్టి వినాయక ప్రతిమలను వినియోగిద్దామని పిలుపునిస్తూ పలు స్వచ్ఛంద సంస్థలు శుక్రవారం పట్టణంలోని వివిధ కూడళ్లలో ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. అదేవిధంగా మట్టి విగ్రహాల వాడకంపై అవగాహన కల్పించడంతో ఈసారి ప్రజలు మట్టి వినాయక విగ్రహాలను విరివిగా కొనుగోలు చేసి పూజలు చేశారు. స్థానిక పాత బస్టాండు వద్ద జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జేవీవీ పట్టణాధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, రామ్మోహన్‌రావు, నాగరాజు, మహీధర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక రెండో పట్టణ పరిధిలోని మాళవ్యనగర్‌లో శ్రీభారతి నవనిర్మాణ సమితి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను ప్రజలకు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజేంద్రరరెడ్డి, మురళీరెడ్డి, సుబ్బారావు, దయాకర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక టవర్‌క్లాక్ కేంద్రం వద్ద పీఎస్ఆర్ ట్రస్ట్ సహకారంతో జైభారత్ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా ప్రజలకు మట్టి వినాయక ప్రతిమలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు నాగరాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.


మట్టి ప్రతిమలను పంపిణీ చేస్తున్న జైభారత్ సంస్థ సభ్యులు

మదర్‌థెరిస్సాకు నివాళి

గూడూరు(రూరల్): మండలంలోని తిమ్మసముద్రం ప్రాథమిక పాఠశాలలో శనివారం ఉపాధ్యాయుడు ప్రజేంద్రరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు మదర్‌థెరిస్సా 107వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రవిచంద్రారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీడీవో సమీక్ష

కోట: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మరుగుదొడ్ల విషయంపై ఎంపీడీవో బ్రహ్మయ్య పంచాయతీ కార్యదర్శులతో శనివారం సమావేశం నిర్వహించారు. మండలంలోని 21 పంచాయతీలలో మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. నిర్మాణాలు పూర్తి చేసుకున్న వారికి బిల్లులు తక్షణం చెల్లించాలన్నారు.

సినిమా గైడ్

గూడూరు

శ్రీనివాస్ తేజ:	వివేకం
సుందరమహల్:	జయ జానకి నాయక
సీవీ :	విఐపి 2
సంగం:	అర్జున్‌రెడ్డి

కోట

ఆర్ఆర్‌టి :	ఫిదా
రామ్‌రాజ్:	జయ జానకి నాయక
అరుణ:	నేనే రాజు నేనే మంత్రి

రికార్డింగ్ డ్యాన్సులను తలపించిన ఆర్కెస్ట్రా



నృత్యం చేస్తున్న ఆర్కెస్ట్రా సిబ్బంది

గూడూరు(టౌన్): వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఆర్కెస్ట్రా రికార్డింగ్ డ్యాన్సులను తలపించేలా ఉన్నాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రాలో యువతులు సినీ గేయాలకు స్టేజీపై నృత్యాలు చేశారు. దేవుడి సన్నిధిలో ఈ తరహా నృత్యాలు సమంజసం కాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇకనైనా పోలీసులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

దూడలకు వ్యాధి నిరోధక టీకాలు

గూడూరు(రూరల్): చెన్నూరు గ్రామంలో శనివారం పశువైద్యుడు సురేష్‌కుమార్ దూడలకు వ్యాధి నిరోదక టీకాలు వేశారు. ఆయన మాట్లాడుతూ గాలికుంట వ్యాధి నివారణకు ప్రభుత్వం ఉచితంగా 24వ విడత గాలికుంట వ్యాధి నివారణ కార్యక్రమం చేపట్టిందన్నారు. అందులో భాగంగా ఈ నెల 26 నుంచి అక్టోబరు 1వ తేదీ వరకు గ్రామాల్లో టీకాలను వేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఖాళీ బిందెలతో మహిళల నిరసన



ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు

చిల్లకూరు: స్థానిక దేశమ్మ దేవాలయం వద్ద శనివారం వడ్డిపాళెం మహిళలు తమకు నీటికష్టాలు తప్పడం లేదని, అధికారులు పట్టించుకోవాలంటూ ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. నెలరోజులుగా తమ ప్రాంతంలో నీరు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు.

బైకును కారు ఢీకొని దంపతులకు గాయాలు

చిల్లకూరు: స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో శుక్రవారం బైకును కారు ఢీకొని దంపతులకు గాయాలయ్యాయి. గూడూరు ఆశోక్‌నగర్‌కు చెందిన చైతన్య, పద్మజ బైకుపై నాయుడుపేట వైపు వెళుతుండగా వెనుక నుంచి కారు ఢీకొంది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.

రైతులకు అవగాహన

గూడూరు(రూరల్): మండలంలోని నెర్నూరు, గొల్లపల్లి గ్రామాలలో శనివారం నెల్లూరు కృషి విజ్ఞాన కేంద్రం, రిలయన్స్ ఫౌండేషన్‌ల ఆధ్వర్యంలో ఉద్యాన శాస్త్రవేత్త నారాయణస్వామి రైతులకు అవగాహన కల్పించారు. రిలయన్స్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ యాకోబు మాట్లాడుతూ జియోచాట్ అనే నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పరిచయం చేసిందన్నారు. దీని ద్వారా రైతులు తమ పొలంలో తెగుళ్లను, పురుగులను ఫొటోలు తీసి సంబంధిత శాస్త్రవేత్తలకు పంపితే వారు నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను మొబైల్ ఫోన్‌కు సమాచారం అందిస్తారన్నారు. ఇందుకు తమ టోల్‌ఫ్రీ నెంబర్ 18004198800 ద్వారా మరింత సమాచారాన్ని పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

'నారాయణ'లో అవగాహన సదస్సు

గూడూరు: స్థానిక నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులకు విలువలు-చదువు అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యక్తిత్వ వికాస నిపుణుడు మహర్షి సాగర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పరమేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

తూపిలి తీరంలో కోలాహలం

● అట్టహాసంగా గణనాథుల నిమజ్జనం ● తొలిరోజు 172 విగ్రహాలు.. ● కొనసాగుతున్న పోలీస్ బందోబస్తు



వాకాడు: నిమజ్జనానికి తరలుతున్న గణనాథులు



వాకాడు: ఉట్టికొడుతున్న యువకులు



వాకాడు: తూపిలి తీరంలో భక్తుల కోలాహలం

వాకాడు: వినాయక చవితిని పురస్కరించుకుని శుక్రవారం భక్తులు వాడవాడలా నెలకొల్పిన వినాయక విగ్రహాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువకులు ఉట్టి కొట్టే కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఒక్కరోజు వినాయక ఉత్సవం నిర్వహించి ఉత్సవాలు ముగించిన నిర్వాహకులు మండలంలోని తూపిలిపాళెం సముద్ర తీరంలో శనివారం ఉదయం నుంచి వినాయక నిమజ్జనం నిర్వహించారు. కోట, వాకాడు, చిట్టమూరు, ఓజిలి, నాయుడుపే తదితర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో గణనాథులతో పాటు తీరం చేరుకున్నారు. నిర్వాహకులు ఆనందోత్సాహాల నడుమ రంగులు చల్లుకుంటూ తప్పెట్లు మేళతాళాలతో బాణాసంచా పేలుళ్లతో సాగర తీరం కోలాహలంగా మారింది. తొలి రోజు 10 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించగా, 172 విగ్రహాలు నిమజ్జనం అయినట్లు పోలీసులు వెల్లడించారు.

● **నేడు పెరగనున్న పోలీసుల బందోబస్తు**

ఆదివారం నిమజ్జనానికి మూడో రోజు కావడంతో భక్తుల రద్దీ అధికమయ్యే అవకాశం ఉన్నందున ప్రస్తుతం ఉన్న 10 మందితో పాటు 5 మంది ఎస్‌ఐలు, 10 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 10 మంది హోమ్ గార్డులు, 83 మంది కానిస్టేబుళ్లు, 6 మంది మహిళా పోలీసులు తూపిలితీరంలో బందోబస్తుకు హాజరుకానున్నట్లు వాకాడు సీఐ సత్యనారాయణ తెలిపారు.

● **నిమజ్జనానికి నిబంధనలు**

వినాయకుడి నిమజ్జనానికి చుట్టుపక్కల వారే కాకుండా, ఇతర ప్రాంతాల వారు కూడా భారీగా వచ్చే అవకాశం ఉండటంతో పోలీసులు నిబంధనలు విధించారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే నిమజ్జనంకు అనుమతించబడుతుందని, తూపిలిపాళెంకు సింగిల్ రోడ్డు కావడంతో వాకాడు నుంచి దుగరాజపట్నం రోడ్డు మార్గంలోనే తీరంకు చేరుకోవాలి. అదేవిధంగా తిరిగి వచ్చే వాహనాలు బాలిరెడ్డిపాళెం మీదుగా రావాలని, నిమజ్జనానికి వచ్చే భక్తులు విలువైన వస్తువులు ధరించరాదని, మద్యం సేవించి సముద్రంలోకి దిగరాదన్న నిబంధనలు పోలీసులు విధించారు.



కోట: నిమజ్జనానికి వెళుతున్న వినాయకుడు

భక్తిశ్రద్ధలతో గణేష్ ఉత్సవాలు

కోట: మండలంలో వినాయకచవితి పండుగను పురస్కరించుకుని శనివారం నిమజ్జనాలు జరిగాయి. యువకులు కేరింతలు కొడుతూ ఉట్టి కార్యక్రమాలు నిర్వహించారు. వెంకనపాళెం, తిమ్మానాయుడుపాళెం, గోవిందపల్లి, సిద్ధవరం, కేశవరం, చిట్టేడు గ్రామాల కూడళ్లలో విగ్రహాలు ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంకన్నపాళెంలో అన్నదానం నిర్వహించారు.

నియోజకవర్గం అభివృద్ధిలో రాజీపడం

● ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్



విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే పాశం

తిప్పగుంటపాళెం(చిల్లకూరు): అభివృద్ధి విషయంలో రాజీపడేది లేదని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని తిప్పగుంటపాళెం గ్రామంలో రూ.1.25 కోట్లతో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ ఉపకేంద్రానికి ఆయన శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యుత్ ఉపకేంద్రాన్ని గ్రామంలో ఏర్పాటు చేయడంతో చుట్టుపక్కల గ్రామాలకు విద్యుత్ సమస్య తీరుతుందన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువగా ఆక్వా సాగు ఉందని, ఉపకేంద్రం వలన ఆక్వా రైతులకు కూడా విద్యుత్ సమస్య ఉండదన్నారు. ఈ ఉపకేంద్రం ఏర్పాటుకు స్థలం కోసం గ్రామస్థులు ఎంతో కృషి చేశారన్నారు. కడివేడు గ్రామంలో ఉపకేంద్రం మంజూరయిందన్నారు. గూడూరులో కూడా ఉపకేంద్రం పనులు ప్రారంభమయ్యాయన్నారు. కడివేడులో రాజకీయ జోక్యం తగ్గితే విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. చిన్న గ్రామమైన తిప్పగుంటపాళెం ఆదర్శ గ్రామమన్నారు. అందరు ఐక్యంగా ఉండాలని, పేదవారికి ప్రాధాన్యత ఇచ్చి వారి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. అనంతరం గ్రామంలోని పగడాల శ్రీనివాసులురెడ్డి, రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్, వైసీపీ నాయకులు, కార్యకర్తలను టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, వేమారెడ్డి కుమార్ స్వామిరెడ్డి, ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, పెనుబోలు జానకిరామిరెడ్డి, పారిచెర్ల శ్రీరామచంద్రయ్య, చిల్లకూరు పట్టాభిరామిరెడ్డి, ఎస్వీ రమణారెడ్డి, నెల్లూరు రామ్మూర్తి, జడ్పీటీసీ యమునమ్మ చిట్టేటి నారాయణ, ఎల్లంటి ప్రభాకర్‌రెడ్డి, వరిదిరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, దిలీప్‌రెడ్డి, అన్నంరెడ్డి రమేష్‌రెడ్డి, సురేష్‌నాయుడు, ప్రభాకర్, మునిశేఖర్‌గౌడ్, శ్రీనివాసులురెడ్డి, తురకా చిట్టెమ్మ, విద్యుత్ ఎస్‌ఈ, ఈఈలు విజయకుమార్, అనిల్‌కుమార్‌లు, ఏడీఈ అల్తాఫ్, తహసీల్దారు రమణయ్య, ఎంపీడీవో విజయేంద్రకుమార్, చిన్నస్వామి శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఉక్కు జనార్దన్ మృతికి సంతాపం

వాకాడు: తీవ్ర అస్వస్థతకు గురై చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచిన టీడీపీ నాయకుడు, చిట్టమూరు ఎంపీపీ ఉక్కు జనార్దన్‌కు వాకాడు మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు దువ్వూరు మధుసూదనరెడ్డి, ప్రధాన కార్యదర్శి దోసకాయల కృష్ణమూర్తి, అధికార ప్రతినిధి మారెంరెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. పార్టీలో ఆయన క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా వ్యవహరించారన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలని ధర్నా

గూడూరు: స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం డివిజన్ కార్యదర్శి యాదగిరి మాట్లాడుతూ పది రోజులుగా పట్టణంలో పలు ప్రాంతాలలో తాగునీరు సరఫరా కావడంలేదన్నారు. దీంతో ఆ ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు రూ. 64 కోట్లతో ఏర్పాటు చేసిన తాగునీటి పథకం నిరుపయోగంగా మారిందన్నారు. గతంలో అమలులో ఉన్న విందూరు వద్ద ఉన్న నీటి పథకాన్ని నిర్వీర్యం చేశారన్నారు. కానీ ట్యాంకర్ల ద్వారా అయినా తాగునీటిని ప్రజలకు సరఫరా చేయలేదన్నారు. వెంటనే తాగునీటి పథకంలోని లోపాలను సరిచేసి పట్టణ ప్రజలకు తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పామంజి మణి, రాబర్ట్, జోగి శివకుమార్, గోపాలయ్య తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

జింకొచ్చింది.. జంకి పోయింది..

సూళ్లూరుపేట : జనారణ్యంలోకి జింకొచ్చేసింది.. అయితే జనాలను చూసి జంకి పారిపోయింది. సూళ్లూరుపేట కోళ్లమిట్ట వద్ద శనివారం మధ్యాహ్నం ఓ జింక వచ్చింది.. చూసిన జనాలు దాన్ని పట్టుకొని ఓ బాత్‌రూములోవేసి తలుపేసేశారు. ఆటవీశాఖ, పులికాట్ వన్యప్రాణి విభాగం అధికారులతో కబురుపెట్టడంతో వారు విచ్చేసి ఓ వాహనంలో ఆ జింకను తరలించి అడవిలో వదిలేసేందుకు సిద్ధమయ్యారు. బాతురూము తలుపు తీయగానే బిత్తరపోయి ఉన్న ఆ జింక ఓ దూకుదూకి జనాలనుండి తప్పించుకొని పరారైపోయింది. అటవీసిబ్బంది జనం ఆ జింక కోసం వెతికి వేసారి తిరుగుముఖం పట్టారు.

ఎంపీపీ జనార్దన్ కన్నుమూత

- అనారోగ్యంతో మృతి
- టీడీపీ నేతల నివాళి

చిట్టమూరు : చిట్టమూరు మండల పరిషత్ అధ్యక్షుడు ఉక్కు జనార్దన్ (56) శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ నెల 18న ఎంపీపీ అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఆగస్టు 18న కాకినాడలోని ఓ శుభకార్యానికి హాజరై ఇంటికి రాగానే హైబీపీతో అనారోగ్యానికి గురయ్యారు. వెంటనే నెల్లూరు సింహపూరి ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించారు. మెరుగైన వైద్యం కోసం చెన్నై విజయ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం తుది శ్వాస విడిచారు. చెన్నై నుంచి రాత్రి 8 గంటలకు ఆయన పార్థివదేహాన్ని స్వగ్రామమైన ఆరూరుకు తీసుకువచ్చారు. జనార్దన్ మృతదేహానికి ఆదివారం ఆరూరులో అంత్యక్రియలు జరగనున్నాయి. ఎంపీపీ మృతివార్త తెలుసుకున్న టీడీపీ అభిమానులు, ఆరూరు గ్రామస్థులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. పలుచోట్ల ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.



ఎంపీపీ జనార్దన్ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

టీడీపీ నేతల నివాళి : ఎంపీపీ ఉక్కు జనార్దన్ మృతిపై టీడీపీ మండల కన్వీనర్ గణపర్తి కిషోర్‌నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యుడు మస్తాన్‌రెడ్డి, జడ్పీటీసీ దువ్వూరు భారతమ్మ, తదితరులు కొత్తగుంటలో ఆయన చిత్రపటం ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు యల్లశిరి మంజులమ్మ, ప్రధాన కార్యదర్శి గుంపర్ల చిన్నారావు, చిట్టమూరు సింగిల్ విండో అధ్యక్షుడు గోపాల్‌రెడ్డి, ఎంపీడీవో సురేష్‌బాబు, తహసీల్దార్ చంద్రశేఖర్, చిత్తూరు గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ ఈ శివకోటారెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు ఎస్ రాఘవేంద్ర రావు, మండల పరిషత్ సిబ్బంది, వివిధశాఖల అధికారులు, టీడీపీ నాయ కులు, కార్యకర్తలు, ఇతరపార్టీ నాయకులు, అధికారులు ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి నివాళులు అర్పించారు.


ఉక్కు జనార్దన్ (ఫైల్)

తెలుగుదేశం ఆవిర్భవం నుంచి మరో పార్టీ వైపు చూడకుండా చిట్టమూరు మండల పరిధిలో పార్టీకి ఓ ఉక్కు కవచంలా పనిచేశారని పేరు దక్కించుకున్నారు. ఆరూరు పంచాయతీకి నాయకుడుగా ప్రారంభమైన ఆయన రాజకీయజీవితం ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని సర్పంచ్‌గా పలుమార్లు విజయం సాధించారు. ఈ తరుణంలో టీడీపీ మండల కన్వీనర్‌గా ఎంపికయ్యారు. 2014లో జరిగిన ఎన్నికల్లో ఆరూరు నుంచి గెలుపొందిన ఉక్కు జనార్దన్ మండల పీఠం బీసీ వర్గానికి రిజర్వుకావడంతో ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి ప్రభుత్వం చేపట్టే పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాల్లో తనదైన శైలిలో ముందుకు తీసుకెళ్లారు.

సీసీ రోడ్ల పనులు ప్రారంభం


సీసీ రోడ్ల పనుల ప్రారంభంలో చైర్‌పర్సన్, తదితరులు

నాయుడుపేట : పట్టణంలోని పలు వార్డుల్లో శనివారం సీసీ రోడ్ల పనులను చైర్‌పర్సన్ మైలారి శోభారాణి ప్రారంభించారు. నాయుడుపేట పట్టణంలో సీసీరోడ్లతో మట్టిరహిత రోడ్లను పాలకవర్గంతో కలసి ఏర్పాటు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ, సీడీసీ మాజీ చైర్మన్లు విజయభాస్కర్ రెడ్డి, రఘునాథరెడ్డి, కమిషనర్ ప్రసాద్, డీఈ కోటేశ్వరరావు, కౌన్సిలర్లు రాజేశ్వరి, మునిగోపీ, లోకనాథం, నాగభూషణం, శివకుమార్ రెడ్డి, శ్రీనివాసులు, వెంకటలక్ష్మి, రేవతి, తదితరులు ఉన్నారు.

ఫ్రీలీగల్ ఎయిడ్ కోర్టు ఏర్పాటు చేయాలి

- నాయుడుపేట బార్ అసోసియేషన్ వినతి


జడ్జి శ్యామలదేవికి వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

నాయుడుపేటరూరల్ : ఉచిత న్యాయ సేవల కోసం నాయుడుపేటలో ఫ్రీలీగల్ ఎయిడ్ కోర్టును ఏర్పాటు చేయాలని నాయుడుపేట బార్ అసోసియేషన్ కార్యదర్శి పార్థసారథిరెడ్డి జిల్లా జడ్జి శ్యామలదేవికి శనివారం వినతిపత్రం అందజేశారు. మంజూరైన నూతన కోర్టు భవనం నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలా చూడాలని కోరారు. అలాగే న్యాయవాదుల పలు సమస్యలను ఆమెకు విన్నవించారు. జిల్లా జడ్జి శ్యామలదేవి వెంట నాయుడుపేట జడ్జి జీవీవీఎల్ సరస్వతి ఉన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చదలవాడ కుమార్, దశయ్య, పసల చెంగయ్య, కిషోర్, హరనాధ్‌రెడ్డి, వీరాస్వామి, శ్రీనివాసులు, సురేష్, హరి తదితరులు ఉన్నారు.

ఘనంగా కందల జన్మదిన వేడుకలు

నాయుడుపేట : టీడీపీ పట్టణ అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. స్థానిక నాయుడు ఫంక్షన్‌హాల్‌లో శనివారం రాత్రి జరిగిన ఈ వేడుకల్లో టీడీపీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి అందరికి పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పరసారత్నం, ఏఎంసీ మాజీ చైర్మన్‌లు విజయభాస్కర్‌రెడ్డి, గూడూరు రఘునాథరెడ్డి, పార్టీ వాణిజ్య విభాగ రాష్ట్ర కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, త్రినేటి ఆసుపత్రి చైర్మన్ నాగూరయ్య, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ రంగినేని కృష్ణయ్య, విజయకుమార్‌నాయుడు, మైలారి రాజశేఖర్, లక్ష్మినారాయణరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నానాబాల సుబ్బారావు, బిరదవాడ నారాయణ, రవి, గాలి రాజేష్‌నాయుడు, నసీం, ప్రకాష్‌నాయుడు, గంగాప్రసాద్, శేఖర్, జి. వెంకటేశ్వర్లు, సంజయ్, దార్ల రాజేంద్ర, రాజు, ప్రసాద్ యాదవ్, డాక్టర్ హరిప్రియ, డాక్టర్ రమాదేవి, డాక్టర్ గౌరి, దాసరి శ్రీనివాసులు, సుమన్, తదితరులు ఉన్నారు.


కందల జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీడీపీ నేతలు

చంద్రన్నబీమా లబ్ధి అందజేత


చంద్రన్నబీమా అందజేస్తున్న అధికారులు

సూళ్లూరుపేట : ఆబాక పంచాయతీ కొమ్మినేనిపల్లెల్లో గురువారం అర్ధరాత్రి వినాయక ఉత్సవాలకు అలంకరణ చేస్తుండగా విద్యుత్‌ఘాతంతో ఇద్దరు యువకులు మృతి చెందిన విషయం పాటకులకు విదితమే. ఆ గ్రామానికి చెందిన ఏలింబేటి సత్యనారాయణ (30), విక్రమ్‌జూనియర్ కాలేజీ ఇంటర్ విద్యార్థి యల్లంపాటి హరీష్ (20)లు మృతి చెందారు. ఇద్దరు నిరుపేదలు కావడంతో ఏలింబేటి సత్యనారాయణ కుటుంబానికి చంద్రన్నబీమా సాయం కింద 5వేలు శనివారం అందజేశారు. యల్లంపాటి హరీష్ అవివాహితుడు కావడంతో అతనికి బీమా వర్తించలేదు. ప్రభుత్వం ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్థులు వేడుకొంటున్నారు. సత్యనారాయణకు ఇద్దరు ఆడబిడ్డలు ఉండటంతో ఆ కుటుంబం ఆధారం కోల్పోయి అలమటిస్తుంది. ఆయన భార్యకు చంద్రన్నబీమా సాయాన్ని సర్పంచ్ బొబ్బిలి కరీముల్లా, టీడీపీ మండల కార్యదర్శి పాకం వెంకటసుబ్బయ్య, ఏపీఎం విజయలక్ష్మి, టి. సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

మహిళను ఢీ కొన్న బైక్

- ముగ్గురికి తీవ్ర గాయాలు


తీవ్ర గాయాలపాలైన ధనలక్ష్మి, సునీల్ అశోక్

సూళ్లూరుపేట : సూళ్లూరుపేట టోల్‌ప్లాజా ఏపీఎల్ గ్యాస్ ఫ్యాక్టరీ మధ్య జాతీయ రహదారిపై శనివారం రాత్రి బైక్ మహిళను ఢీ కొనడంతో మహిళతోపాటు ఇద్దరు మోటారు సైకిలిస్టులకు తీవ్ర గాయాలయ్యాయి. శ్రీసిటీలో పనిచేసే నాయుడుపేటకు చెందిన అశోక్ (24), సునీల్ (22) విధులు ముగించుకొని నాయుడుపేటకు వెళ్తుండగా రోడ్డుపై నడిచి వెళ్తున్న ఆబాకకు చెందిన ధనలక్ష్మి (25)ను ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో ఆ మహిళతోపాటు మోటారు సైకిల్‌పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. హైవే అంబులెన్స్ హుటాహుటిన పేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మహిళ పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో నెల్లూరుకు తరలింపచేశారు.

సెల్‌ఫోన్ చోరీ

తడ : మాట్లాడి ఇస్తానని చెప్పి ఓ సెల్‌ఫోన్‌ను యువకులు చోరీ చేసిన ఘటన తడ మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని పూడి గ్రామానికి చెందిన మునస్వామి పూడికుప్పం జాతీయ రహదారి వద్ద శుక్రవారం సాయంత్రం సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ ఉన్నాడు. ఆ సమయంలో రెండు బైక్‌లపై వచ్చిన ముగ్గురు వ్యక్తులు మునస్వామి వద్దకొచ్చి అర్జెంటు ఫోన్ చేసుకోవాలని సెల్‌ఫోన్ ఇవ్వాలంటూ కోరారు. దీంతో మునస్వామి ఫోన్ ఇచ్చాడు. సెల్‌ఫోన్ తీసుకున్న గుర్తుతెలియని వ్యక్తులు తడ వైపు వేగంగా వెళ్లిపోయారు. దీంతో ఖంగుతిన్న బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

సూళ్లూరుపేట : సూళ్లూరుపేటలోని షార్‌కు చెందిన సతీష్ ధావన్ మెమోరియల్ ఆసుపత్రిలో శనివారం అగ్నిప్రమాదాల నివారణపై అగ్నిమాపకశాఖ అధికారి సుధాకర్ అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలను ప్రదర్శించారు.


అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

రేపు నేత్ర వైద్యశిబిరం

సూళ్లూరుపేట : రోటరీక్లబ్ ఆధ్వర్యంలో సోమవారం సూళ్లూరుపేట అలవల రోటరీ కంటి ఆసుపత్రిలో ఉచిత నేత్ర చికిత్సాశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నెల్లూరు మోడరన్ ఐ ఆసుపత్రి వైద్యుల సహకారంతో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనవారిని ఆపరేషన్‌కు ఎంపిక చేస్తామన్నారు. ఎంపిక చేసినవారిని రోటరీక్లబ్ ప్రత్యేక వాహనంలో అదేరోజు నెల్లూరుకు తరలించి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయిస్తుందని తెలిపారు. ఆపరేషన్‌కు ఎన్నికైనవారు వారికి నెల్లూరులో భోజనము, మందులు, కంటి అద్దాలు కూడా తామే సమకూరుస్తామన్నారు. ఆపరేషన్ తదుపరి వారిని సూళ్లూరుపేటకు తామే తీసుకువస్తామని తెలిపారు. ఈ శిబిరానికి క్యాంప్ చైర్మన్‌గా రోటేరియన్ అలవల సురేష్ వ్యవహరిస్తున్నారు.

ఆకట్టుకున్న 'మాను ఉట్టి'

నాయుడుపేట: పట్టణంలోని గాంధీమందిరం వినాయక స్వామి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన మాను ఉట్టి పలువుర్ని ఆకర్షించింది. ఇక్కడ ఎత్తయిన మాను ఏర్పాటుచేసి మాను చివర ఉట్టిని తీసేందుకు యువకులు జట్లులు జట్లులుగా ఒకరిపై ఒక రెక్కి చేసిన ప్రయత్నాలు అందరిని ఆకట్టుకున్నాయి.



నాయుడుపేట: ఉట్టి కోసం మానుపై ఎగబాకుతున్న యువకులు



నాయుడుపేట: చవితి పూజల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ శోభారాణి, మాజీ ఎంపీ నెలవల, విజయభాస్కర్‌రెడ్డి తదితరులు


గణపతి బప్పా మోరియా..!

- భక్తిశ్రద్ధతో వినాయక చవితి వేడుకలు
- సూళ్లూరుపేటలో 25 అడుగుల విగ్రహం
- పల్లెల్లో కొలువుతీరిన మట్టి ప్రతిమలు

సూళ్లూరుపేట : జై..జై...జై...జై... గణేష జై... అంటూ వినాయక చవితి సందర్భంగా సూళ్లూరుపేట మారుమ్రోగింది. ఏ వీధిచూసినా వినాయక విగ్రహాల ప్రతిష్ఠలే.. ఉత్సాహంగా ఉత్సవాల నిర్వహణే... వినాయక చవితి పర్వదినమైన శుక్రవారం ఉదయం బొజ్జగణపయ్య ప్రతిమలను పలు సెంటర్లల్లో ప్రతిష్టించి వినాయక ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. అలాగే గృహాల్లో వినాయక పండగను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. పీర్లచావడి సెంటర్ వద్ద వినాయక చవితి ఉత్సవాలు 25 ఏళ్ల నుంచి నిర్వహిస్తున్న సందర్భంగా ఈ ఏడాది 25 అడుగుల భారీ విగ్రహాన్ని ప్రతిష్ఠింపచేశారు. మాజీ జడ్పీటీసీ మారిబోయిన పాండురంగయ్య ఆధ్వర్యంలో ఇక్కడ వినాయక ఉత్సవాలు పాతిక సంవత్సరాలుగా నిర్వహింపబడుతున్నాయి. అలాగే ఈ ఏడాది భారీ ఎత్తున వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించడంతో పెద్ద ఎత్తున భక్తులు బారులుతీరి స్వామిని దర్శించుకున్నారు. షార్ బస్టాండ్ వద్ద జైగణేష్ ఉత్సవ కమిటీ 23 సంవత్సరాలుగా చవితి ఉత్సవాలు నిర్వహిస్తుంది. ఈ సందర్భంగా ఈ ఏడాది పెద్ద ఎత్తున ఉత్సవాలు జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం గణేష్ ప్రతిమను ప్రతిష్టించారు. కారంశెటి మల్లిఖార్జున్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సన్నారెడ్డి రాజగోపాల్‌రెడ్డి విగ్రహానికి ప్రత్యేక అలంకారం చేయించారు. సాయంత్రం స్వరగోపురం ఆర్కెస్ట్రాతోపాటు సినీ నేపథ్యగాయకులు సురేష్‌చే జరిగిన పాటకచ్చేరి హోరెత్తించింది. బైరిపార్థసారధి తదితరుల ఈ ఉత్సవాలు నిర్వహింపచేస్తున్నారు.

అన్నదానాలు : పలు సెంటర్లల్లో రెండవరోజు శనివారం అన్నదానాలు జరిగాయి. సూళ్లూరుపేటలోని బాపూజీవీధి, మార్కెట్ సెంటర్, సాయినగర్, కోళ్లమిట్ట, సూళ్లూరు, బాలాజీనగర్, జీఎన్‌టిరోడ్డుతోపాటు పలు సెంటర్లల్లో వీధివీధిన వినాయక ఉత్సవాలు జరుగుతున్నాయి. అదేవిధంగా నియోజకవర్గంలోని పలు మండలాల్లో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

తడ : వినాయక చవితి పర్వదినాన్ని మండలంలో ప్రజలు అట్టహాసంగా జరుపుకున్నారు. ఉదయం వినాయక విగ్రహాలను ఇళ్లకు తెచ్చి వాటిని అలంకరించి సాంప్రదాయ బద్దంగా ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. వినాయకుడికి ప్రీతిపాత్రమైన కుడుములు, ఉండ్రాళ్లు, పులిహోర, పాయసం, వడలు వంటివి సమర్పించారు. వేనాడు, ఇరకం దీవుల్లో సైతం ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పండగరావడంతో విగ్రహాలను ఏర్పాటు చేసుకున్న ప్రతి ఒక్కరు శనివారం నిమజ్జనం నిర్వహించారు. సాయంత్రం నుంచి గ్రామాల్లో విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి కరిపేటి కాలువ, పులికాట్ సరస్సు వంటి ప్రాంతాలలో నిమజ్జనం చేశారు.



సూళ్లూరుపేట: షార్ బస్టాండ్ వద్ద గణేష్ విగ్రహం

నాయుడుపేట : గ్రామ గ్రామాన, పట్టణంలోని వీధివీధినా గణేష్ మహారాజ్ విగ్రహాలను వివిధ రూపాల్లో ప్రతిష్టించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. చైర్ పర్సన్ మైలారి శోభారాణి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఏఎంసీ మాజీచైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, సీడీసీ మాజీచైర్మన్ రఘునాథరెడ్డి, టీడీపీ జిల్లా కార్యదర్శులు కామిరెడ్డి రాజారెడ్డి, చదలవాడ కుమార్‌లు, పట్టణ అధ్యక్షుడు కందల కృష్ణారెడ్డి, మైలారి రాజశేఖర్, మొండెం బాబు, అవధానం సుధీర్ దర్గావీధి, ఎల్ఎసాగరం, రావువారివీధి, తుమ్మూరు, శెట్టిపల్లివారివీధి, రాజగోపాలపురం, బస్టాండ్, ఎల్ఐసీ తదితర ప్రాంతాల్లో అన్నదానం నిర్వహించారు. బేరిపేటలో, శెట్టిపల్లివారివీధిలో వినాయక విగ్రహాలను ఆకర్షణీయంగా చేపట్టారు.

దొరవారిసత్రం: దొరవారిసత్రంలోని బీసీ గురుకుల పాఠశాలలో వినాయక చవితి వేడుకలు వైభవంగా జరిగాయి. పాఠశాలలో విద్యార్థులతో కలిసి ఉపాధ్యాయులు వినాయక ప్రతిమను పెట్టి ఉత్సవం జరిపారు. శనివారం నిమజనోత్సవంలో పాఠశాల నుంచి దొరవారిసత్రం వరకు ఉత్సవ ఊరేగింపు చేపట్టి ఏకొల్లు చెరువులో విగ్రహాన్ని నిమజ్జనం చేశారు.

ఓజిలి: మండలంలో ఈ పర్యాయం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో శుక్రవారం ఉదయం మట్టి వినాయక విగ్రహాలకు డిమాండ్ ఏర్పడింది. అక్కడికక్కడే మట్టి విగ్రహాలను తయారుచేసి విక్రయిస్తుండటంతో పలువురు పిల్లలు, మహిళలు విగ్రహాలను తీసుకెళ్లి ఇళ్లల్లో అలంకరించి పూజలు చేశారు.

నాయుడుపేటరూరల్ : నాయుడుపేట పట్టణం గడియారం సెంటర్ వద్ద వినాయక చవితి పండగను పురస్కరించుకొని 23 అడుగుల వినాయక విగ్రహాన్ని గురువారం రాత్రి ఏర్పాటు చేశారు. శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. శనివారం ప్రముఖ పారిశ్రామికవేత్త పెసల రాజాబాబు ఆధ్వర్యంలో 500 మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో కనమర్లపూడి సుబ్రమణి, సురేంద్ర, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పెసల రమేష్‌బాబు, కోటా వెంకటేశ్వర్లు, కృష్ణారావు, తులాబంధు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కొస మెరుపు : సూళ్లూరుపేటలోని వీధివీధిన వినాయక ఉత్సవాలు నిర్వహిస్తున్నా కొన్ని సెంటర్లల్లో భక్తి పాటలు వినిపించాయి. కాగా మరికొన్ని ప్రాంతాల్లో సినిమా పాటలు హోరెత్తించాయి. యువత ఈ పాటలకు చిందులు వేస్తూ కనిపించారు. మరికొన్ని సెంటర్లల్లో మాత్రం వినాయకుడికే ఊపువచ్చేలా ...లుంగి డాన్స్.. లుంగిడాన్స్ తరహా ఐటమ్సాంగ్స్‌తో హోరెత్తించడం కొసమెరుపు.



తడ : తడకండ్రిగ వద్ద వినాయక పూజలో చిన్నారులు



నాయుడుపేట: ఉట్టికొడుతున్న చిన్నారులు



ఓజిలి : ఓజిలిలో కొలువుతీరిన వినాయకుడు



నాయుడుపేట రూరల్ : అన్నదానం చేస్తున్న పెసల రాజాబాబు, ఆర్యవైశ్య సంఘు నాయకులు



తడ : చేనిగుంటలో బుల్లి వినాయకుడికి నమస్కరిస్తున్న చిన్నారులు



దొరవారిసత్రంలో..

ఆక్రమణలు తొలగించకుంటే చర్యలు

వెంకటాచలం : కసుమూరు గ్రామంలో దుకాణాల వారు ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించకుంటే చర్యలు తప్పవని ఎస్‌ఐ జగన్మోహన్‌రావు హెచ్చరించారు. కసుమూరులో దుకాణదారులు రోడ్డును ఇరువైపులా ఆక్రమించడంతో యాత్రికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో కొత్తగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఎస్‌ఐ శనివారం స్థానిక దుకాణదారులతో సమావేశమై ఆక్రమణలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలని సూచించారు. ఈ నెల 28 కల్లా ఆక్రమణలను తొలగించుకోవాలని ఆయన దుకాణదారులకు నోటీసులు జారీ చేశారు. 28 తరువాత కూడా ఆక్రమణలు అలాగే ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అటెండర్ బెదిరిస్తున్నాడని ఫిర్యాదు

పొదలకూరు: పొదలకూరు సబ్ ట్రెజరీ కార్యాలయంలో పనిచేసే అటెండర్ శ్రీనివాసులు బెదిరిస్తున్నాడని అదే కార్యాలయంలో పనిచేసే సీనియర్ అకౌంటెంట్ షేక్ జరీనాబేగం శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. లోకాయుక్త ఆదేశాల మేరకు శ్రీనివాసులు జీతం నుంచి కొంత మొత్తం డిడక్షన్ చేస్తున్నామని, అయితే ఈ నెల నుంచి డిడక్షన్ నిలిపివేయాలని అతడు జూనియర్ అకౌంటెంట్‌తో చెప్పాడు. అలా చేయడం వీలు కాదని ఆమె చెప్పింది. శనివారం జూనియర్ అకౌంటెంట్ తాను చర్చించుకుంటున్న సమయంలో శ్రీనివాసులు సెల్‌ఫోన్‌ను తనపై విసిరేసి నాతో పెట్టుకోకు, నన్నెవరూ ఏమి చేయలేరని బెదిరించడాని ఫిర్యాదులో పేర్కొంది. కార్యాలయంలోని కంప్యూటర్‌లో నెలరోజులుగా డేటా డెలిట్ అవుతోందని, ఈ విషయాన్ని ఎస్టీవోకు తెలిపామన్నారు.. శ్రీనివాసులు కంప్యూటర్‌లోని డేటాను తొలగించి ఉంటాడనే అనుమానం కలుగుతోందన్నారు.

తెల్లకార్డుదారులకు ఆర్టీసీ వనిత కార్డు

మనుబోలు : తెల్ల రేషన్ కార్డుదారులకు ఆర్టీసీ వారు ప్రవేశ పెట్టిన వనిత కార్డుతో పదిశాతం రాయితీతో ఆ సంస్థ సర్వీసుల్లో ప్రయాణించవచ్చని గూడూరు డిపో మేనేజర్ అనిల్‌కుమార్ అన్నారు. శనివారం మనుబోలు బస్సులలో డిపో సిబ్బంది ఈ విషయమై ప్రచారం చేశారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ గతంలో వనిత కార్డు పొందాలంటే వారం రోజుల సమయం పట్టేదన్నారు. ప్రస్తుతం అలాంటివేమి లేకుండా ప్రజల ఆర్టీసీ సిబ్బంది వచ్చి రూ.100 చెల్లించిన వెంటనే కార్డు మంజూరు చేస్తున్నారన్నారు. ఒకసారి కార్డు తీసుకుంటే రెండేళ్ళ పాటు ఆర్టీసీలో ఎక్కడైనా చార్జీలో పదిశాతం రాయితీ లభిస్తుందన్నారు. ప్రయాణికుడికి రూ.లక్ష ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. ఒక రేషన్‌కార్డులో ఆరుగురు సభ్యుల వరకు వనిత కార్డు వర్తిస్తుంది. ఈ నెల 15 నుంచి 30వరకు గ్రామాల్లో కార్డులు మంజూరు చేస్తారన్నారు. ఇప్పటివరకు గూడూరు డిపో పరిధిలో 700 మందికి వనిత కార్డులు మంజూరు చేశామన్నారు. గతంలో చేసిన 600 మంది కార్డులు రెన్యువల్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఐ ఐ.వి. సుబ్బయ్య పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించండి

ముత్తుకూరు: జెన్‌కో థర్మల్ విద్యుత్ కేంద్రం కాంట్రాక్టు ఉద్యోగుల కాలనీలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని యునైటెడ్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టు ఉద్యోగుల అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు రమణరావు, ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ శనివారం డిమాండ్ చేశారు. తాగేందుకు నీరు లేక తాము పడుతున్న ఇబ్బందులను పలుమార్లు యాజమాన్య దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జెన్‌కో సీఈ చంద్రశేఖర్‌రాజుకు తాగునీటి సమస్యపై వినతి పత్రం ఇచ్చారు. కనీస వసతులు కల్పించేవరకూ అసోసియేషన్ తరపున పోరాడతామన్నారు.

రాయితీ రుణాల అర్హుల జాబితా సిద్ధం

ముత్తుకూరు: ముత్తుకూరు మండలానికి చెందిన రాయితీ రుణాల లబ్ధిదారుల జాబితాను శనివారం సిద్ధం చేశారు. కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో సభ్యులు లబ్ధిదారుల దరఖాస్తులను పరిశీలించి అర్హులను ఎంపిక చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సంబంధించిన లబ్ధిదారుల జాబితాను సూపరింటెండెంట్ రజనీకాంత్‌కు అందజేశారు. ఎంపికైన వారికి సమాచారం అందజేస్తామని అధికారులు తెలిపారు.

మాల మహానాడు గ్రామ కమిటీ ఎంపిక

పొదలకూరు: మాల మహానాడు రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని అంకుపల్లిలో మాల మహానాడు గ్రామ కమిటీ ఎన్నిక ఏర్పాటు చేశారు. మాల మమానాడు నెల్లూరు డివిజన్ అధ్యక్షుడు కొప్పాల సూర్యనారాయణ పర్యవేక్షణలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంకుపల్లి మాల మమానాడు గ్రామ కమిటీ అధ్యక్షుడిగా కొప్పాల రామ్మయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొప్పాల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులుగా కొప్పాల జయకుమార్, కొప్పాల వేమనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు వీరాస్వామి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా కొప్పాల నారాయణ, మోడి నారాయణ, కోశాధికారిగా కొప్పాల రమేష్, మరో 13 మంది కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు.

బాణసంచా రవ్వలుపడి పూరిల్లు దగ్ధం

వెంకటాచలం : పుంజులూరుపాడులో శుక్రవారం వినాయక చవితి సంబరాల సందర్భంగా భారీగా బాణ సంచా కాల్చారు. గ్రామానికి చెందిన పామంజి శైలజ ఇంటిపై బాణ సంచా రవ్వలు పడి కాలిపోయింది. ఇంటిలోని ఫ్రిజ్, రెండు టీవీలు, కూలర్, కొంత నగదు, ఇతర సామగ్రి కాలిపోయి కట్టుబట్టలతో మిగిలామని బాధితులు వాపోయారు. అనుమతి లేకుండా బాణ సంచా కాల్చడంతోపూ ఇలా జరిగిందని వారు వాపోయారు. ఉత్సవ కమిటీపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


పొదలకూరులో అశ్వరూఢ గణపతి


వెంకటాచలం: కురుచేడు గ్రామంలో..


టీపీగూడూరు : చిన్నచెరుకూరు గ్రామంలో..

అవిఘ్నమస్తు

పొదలకూరు: మండలంలోని అన్ని గ్రామాలల్లో ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో వినాయ విగ్రహాలను ఏర్పాటు చేసి చవితి పూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పొదలకూరులో రామ్‌నగర్ సెంటర్‌లో భారీ వినాయక విగ్రహాన్ని ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసింది. మంటపాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. భక్తులకు అన్నదానం చేశారు. 27 ఏళ్లుగా వినాయక భక్తమండలి ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరుగుతున్నాయి. అగచాట్లపురం వీధిలో మర్రి ఊడలు వేలాడుతున్నట్లు పందిరి ఏర్పాటు చేశారు. ఈతచెట్లు, బొప్పాయి చెట్లతో మందిరాన్ని అలంకరించారు. రామమరిందరం, పుట్టాయగుంట, యాదవ వీధుల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలు ఆకట్టుకున్నాయి. పుట్టాయగుంటలో బాహుబలి సినిమాలో నీటిలో మునిగిపోతున్న బిడ్డను శివగామిని ఓ చేతితో పైకి ఎత్తినట్లుగా వినాయకుడి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల కొండల నుంచి నీరు జాలువారుతున్నట్లుగా సెట్టింగ్ వేశారు. రామమందిరం వద్ద టెంకాయ ఒలలతో తోరణాలు కట్టి పూలతో అలంకరించారు. విఘ్నేశ్వరుడు అశ్వారుడుడై కనువిందు చేస్తున్నాడు. యాదవవీధిలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి బెల్లంకొండ కాళిదాస్, కాంతారావు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.. శనివారం పలు గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు, ఉట్టి మహోత్సవాలను నిర్వహించారు. మండలంలో సుమారు 90 విగ్రహాలను ఏర్పాటు చేసిన భక్తులు, చవితి ఉత్సవాల కోసం సుమారు 50 లక్షలు ఖర్చు చేసినట్టు ప్రాథమిక అంచనా. ఒక్క పొదలకూరు పట్టణంలోనే 30 విగ్రహాలు ఏర్పాటు చేశారు. ఎస్‌ఐ జగత్‌సింగ్ బందోబస్తు నిర్వహించారు.

తోటపల్లిగూడూరు : వినాయకచవితి సందర్భంగా శుక్రవారం మండలంలో భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. గురువారం రాత్రి వినాయక విగ్రహాలను గ్రామాలకు తీసుకొచ్చి శుక్రవారం మంటపాల్లో కొలువుతీర్చి పూజించారు. ముంగళదొరువు గ్రామంలో శుక్రవారం రాత్రి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టర్‌లో ఏర్పాటుచేసి విద్యుద్దీపాల కాంతుల మధ్య గజమాలతో అలంకరించి గ్రామంలో ఊరేగించారు. శుక్రవారం మండలంలోని ముంగళదొరువు, తొటపల్లిగూడూరు, ఈదూరు, వరిగొండ గ్రామాలలో గణేశ మంటపాలవద్ద భక్తులకు అన్నదానం చేశారు.

ముత్తుకూరు,: ముత్తుకూరు మండలంలో శుక్రవారం వినాయక చవితి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ప్రధాన కూడళ్లలో గణపతి విగ్రహాలను ఏర్పాటుచేసి పూజించారు. ఈఆర్‌ఆర్‌ఎం క్లబ్, హాస్పిటల్ రోడ్డు, నవరంగ్ థియేటర్, బీసీకాలనీ, జ్యోతివిహార్, పునరావాస కాలనీల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలు ఆకట్టుకున్నాయి. మండపాలు విద్యుద్దీపాలతో మెరిసిపోయాయి. గ్రంథాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక మంటప గణేశ పూజలో సర్వేపల్లి డిస్ట్రిబ్యూటరీ కమిటీ అధ్యక్షుడు ఈదూరు రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. కొన్ని ప్రాంతాల్లో శనివారమే గణేశుడికి గ్రామోత్సవం నిర్వహించారు. తప్పెట్లు, బాణసంచా పేలుళ్లతో యువకులు రంగులు చల్లుకుంటూ, గణపతి బప్పా మోరియా అని నినాదాలు చేస్తూ సందడి చేశారు. మండలంలోని పలు గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమంలో భాగంగా కృష్ణపట్నం సముద్రం తీరంలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ముత్తుకూరు ఎస్‌ఐ సాంబశివరావు శాంతిభద్రతలు పర్యవేక్షించారు.


మనుబోలులో..


ముత్తుకూరులో..

మనుబోలు : గ్రామాల్లోని శుక్రవారం వినాయకచవితి పండుగ భక్తిశ్రద్ధలతో చేసుకున్నారు. జై బోలో గణేష్ మహారాజ్‌కీ జై అంటూ చిన్నారులు, యువత, మహిళలు వీధుల్లో తాత్కాలిక మంటపాలు ఏర్పాటు చేసి గణపతిని కొలువుదీర్చారు. విగ్రహాలను గజమాలలతో అలంకరించారు. అర్చకులు శాస్త్రోక్తంగా గణేశ పూజ జరిపించారు. రెండో రోజైన శనివారం వినాయకుడికి పునఃపూజ చేశారు. ఉట్టి కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

వెంకటాచలం : వినాయక చవితి సందర్భంగా మండలంలోని గ్రామాలలో గణనాథుడి విగ్రహాలు కొలుదీర్చారు. అన్ని గ్రామాల్లోనూ భారీ విగ్రహాలను తాత్కాలిక మంటపాల్లో ఏర్పాటు చేశారు. విద్యుద్దీపాలతో మంటపాలు వెలిగిపోతున్నాయి. స్వామిమూడు పూటలా నైవేద్యం సమర్పిస్తూ రాత్రిళ్ల సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కొన్ని గ్రామాల్లో శనివారం ఉట్టి మహోత్సవం నిర్వహించారు. మరికొన్ని గ్రామాల్లో మూడో రోజైన ఆదివారం నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. గత ఏడాదితో పోలిస్తే గ్రామాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు తక్కువగా కనిపించింది.

అపశ్రుతి

వెంకటాచలం : గణేశ వేడుకల్లో పేల్చిన బాణసంచా రవ్వలుపడి పూరిల్లు దగ్గమైన ఘటన మండల పరిధిలోని పుంజులూరుపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. గ్రామంలో వినాయక చవితి సంబరాల సందర్భంగా శుక్రవారం రాత్రి బాణా సంచా కాల్చారు. గ్రామానికి చెందిన పామంజి శైలజ ఇంటిపై కాలిన బాణ సంచా నిప్పు రవ్వలు పడ్డాయి. ఇల్లు అగ్నికి ఆహుతైంది. మంటలను ఆర్పడానికి గ్రామస్థులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఇంటితో పాటు వస్తువులు ఫ్రిజ్, రెండు టీవీలు, కూలర్, కొంత నగదు, ఇతర సామగ్రి కాలి బూడిదయ్యాయి. ఆ కుటుంబం కట్టుబట్టలతో రోడ్డున పడింది. అనుమతి లేకుండా బాణ సంచా కాల్చడంతోనే ఇల్లు కాలిపోయిందని, ఉత్సవ కమిటీపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

మనుబోలు : జిల్లాలోని హమాలీలకు ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మోహన్‌రావు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో శనివారం మండలంలోని హమాలీల సమావేశం నిర్వహించారు. మోహన్‌రావు మాట్లాడుతూ సెప్టెంబర్ 1న విజయవాడలో హమాలీల రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నామన్నారు. ఈ సదస్సుకు జిల్లాలోని అన్ని మండలాల నుంచి కమిటీలు తరలివెళ్లాలన్నారు. ప్రభుత్వం భవన నిర్మాణ సంఘ కార్మికులకు ఏర్పాటు చేసినట్లే హమాలీకూ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసినట్లయితే వారికి ప్రావిడెంట్ ఫండ్, ప్రమాద బీమా సౌకర్యం, ఈఎస్‌ఐ సర్టిఫికెట్, 8 గంటల పని వర్తిస్తాయన్నారు. దీనిపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, కటికాల వెంకటేశ్వర్లు, ఆదిశేషయ్య పాల్గొన్నారు.

దారులు మూసేసి దాడి చేస్తున్నారు

మనుబోలు : ముద్దమూడికి చెందిన వెల్లూరు వెంకటేశ్వర్లు గ్రామ దళితవాడలో కొన్నేళ్లుగా కాపురం ఉంటున్నాడు. ఇంటిపక్కనే ఉన్న చిన్నాయన కుమారులు పెంచలయ్య, గంగయ్య, నాగరాజు, యాదగిరి తన ఇంటివద్దనున్న స్థలం కావాలని వివాదాలకు దిగుతున్నారన్నారని, దాడి చేస్తున్నాడని, ఇంట్లోంచి బయటకు వెళ్లనీకుండా రెండు దారులు ముళ్ల కంపతో మూసివేశాడని ఆయన వాపోయాడు. ఇంటికి తాళం వేసి మరుగుదొడ్డి దారి గుండా పొలాల్లోంచి బయటకు వచ్చి పొదలకూరులో తలదాచుకుంటున్నామని అతడు చెప్పాడు.ఈనెల 3వ తేదీన గూడూరు డీఎస్పీకి ఫిర్యాదు చేశామన్నారు. ఎస్‌ఐ శ్రీనివాసరెడ్డి గ్రామానికి వచ్చి దాడులు చేసిన వారిని మందలించి అడ్డుగా ఉన్న ముళ్లకంపలను తీయించారు. మరల దాడి చేసి దారులు మూసేశారన్నారు. పోలీసులకు చెప్పినా పట్టించుకోలేదన్నాడు.

సాగు భూములకు పట్టాలు మంజూరు చేయండి

డక్కిలి: పేదలు సాగుచేస్తున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి డిమాండ్ చేశారు. భూ సంస్కరణలు ప్రవేశ పెట్టి ఏళ్ల గడుస్తున్నా ఆచరణలో వాటిని అమలు చేయడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆరోపించారు. భూసమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే నెల 4వ తేదీన కలెక్టరు కార్యాలయం వద్ద ధర్నా చేస్తామని తెలిపారు.

పాఠశాలకు నగదు విరాళం

సైదాపురం: మర్లపూడి జడ్పీ ఉన్నత పాఠశాలకు దాత పిన్ను తిరుపతి తల్లి అనసూయమ్మ జ్ఞాపకార్థం శనివారం రూ.10 వేల హెచ్ఎం చలపతికి అందజేశారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి, లైబ్రరీ కోసం ప్రతి ఏటా దాత నగదు అందజేయడం అభినందనీయమన్నారు.

గణపతి బప్పా మోరియా

● భక్తిశ్రద్ధలతో చవితి వేడుకలు ● వివిధ ఆకారాల్లో కొలువుదీరిన వినాయకుడు



వెంకటగిరి: వెలంపాళెంలో వినాయకుడ్ని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కురుగొండ్ల

వెంకటగిరి: వినాయక చవితి సందర్భంగా వివిధ ప్రాంతాల్లో, వివిధ రకాల ఆకారాల్లో శుక్రవారం కొలువుదీరిన గణనాథుల విగ్రహాల వద్ద శుక్ర, శనివారాల్లో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి చవితి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పట్టణమంతా గణపతి బప్పా మోరియా, జై బోలో గణేష్ మహారాజ్‌కీ జై అన్న నినాదంతో మారుమోగింది. పట్టణంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది వీధికో వినాయకుడి విగ్రహం వెలసింది. ఆయా ప్రాంతాల ప్రజలు, యువత వైభవంగా కార్యక్రమాలు నిర్వహించారు. వినాయకుడి మండపాల వద్ద ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. చిన్నారుల నృత్య ప్రదర్శనలు, పాటల పోటీలు, పాటకచేరి, డ్యాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో అన్నదానం చేశారు. ఈ ఏడాది పలు ప్రాంతాల్లో వినాయకుడు విచిత్ర వేషధారణలో కొలువుదీరారు. శివాలయం వద్ద బృందావనంలో బాల వినాయకుడు, నరసింహరావు వీధిలో వడ్లతో వినాయకుడు, మరొకచోట వేరుశనగ కాయలతో, పెన్నులతో, చాక్లెట్లు, బిస్కెట్లతో, గరికతో ఇలా ఎవ్వరికి తోచిన విధంగా, ఆర్థిక పరిస్థితిని బట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడంలో పోటీ పడ్డారు. కాగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం రాత్రే గణనాథుడి నిమజ్జనోత్సవాలు వైభవంగా నిర్వహించారు. మూడు రోజులు విగ్రహాలు ఉంచలేని వారు శుక్రవారం సాయంత్రమే బాజా, భజంత్రీలు, బాణసంచా పేలుళ్ల, యువత చిందుల నడుమ విగ్రహాలను పూలతో అలంకరించిన వాహనాలపై ఉంచి పట్టణోత్సవం నిర్వహించి వెంకటగిరి, గూడూరు రోడ్డు మార్గంలోని తెలుగుగంగ కాలువలో కొన్ని విగ్రహాలను, అమ్మవారిపేట చెరువులో కొన్ని విగ్రహాలను నిమజ్జనం చేశారు. అదేవిధంగా కుమార్‌రాజా సర్వజ్ఞకుమార యాచేంద్ర పురవీధుల్లో నిర్వహించిన మోటార్‌బైక్ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

విగ్రహాలను సందర్శించిన ఎమ్మెల్యే, చైర్‌పర్సన్

పట్టణంలోని వెలంపాళెంలో ఏర్పాటు చేసిన భారీ వినాయకుడ్ని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట ఏఎంసీ చైర్మన్ పులుకొల్లు రాజేశ్వరరావు ఉన్నారు. అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే సాయికృష్ణ యాచేంద్ర, మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారద, వైసీపీ నాయకులు కలిమిలి రాంప్రసాద్‌రెడ్డి పలు విగ్రహాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

సైదాపురం: మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. వాడవాడలా గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి జై బోలో గణేష్ మహారాజ్‌కు జై అంటూ యువత కేరింతలు కొడుతూ చిందులు వేస్తున్నారు.

కలువాయి: మండలంలో వినాయకచవితి సందర్భంగా గణేష్ ఉత్సవాలు జరుగుతున్నాయి. అన్ని గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. కుల్లూరులో ఏర్పాటు చేసిన 23 అడుగుల గణేష్ విగ్రహం ప్రత్యేక ఆకర్షణంగా నిలిచింది. కలువాయి బజారువీధి, కసకమహల్ సెంటర్, యద్దరామయ్య రైస్ మిల్లు సెంటర్, సుసర్లవీధి, పరమటివీధి, అరుంధతీయవాడలో వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

రాపూరు: గణేష్ మహోత్సవాల్లో బాగంగా రాపూరు, తదిర గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసి మండపాల వద్ద ప్రత్యేక పూజలు, ఉభయాలు నిర్వహించారు. పలుచోట్ల ఉట్టి మహోత్సవాలు చేపట్టారు. యువకులు రంగునీళ్ల పోసుకుంటూ ఉట్టి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గణేష్ మహారాజ్‌కు జై అంటూ నినాదాలు చేశారు. పేదలు, భక్తులకు అన్నదానం చేశారు. మూడో రోజు ఆదివారం నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.



వెంకటగిరి: వినాయకుడ్ని దర్శించుకుంటున్న మున్సిపల్ చైర్‌పర్సన్ దొంతు శారద దంపతులు

డక్కిలి: మండలంలోని డక్కిలి, కమ్మపల్లి, డీ వడ్డిపల్లి, వెంబులూరు తదితర గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు వైభవంగా నిర్వహిస్తున్నారు. వాడవాడలా గణేష్ ప్రతిమలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహించి జై బోలో గణేష్ మహారాజ్‌కు జై అంటూ యువత కేరింతలు కొడుతూ చిందులు వేస్తున్నారు. ఆదివారం నిమజ్జనోత్సవం నిర్వహించనున్నారు.

బాలాయపల్లి: మండలంలో వినాయకచవితి సందర్భంగా గణేష్ ఉత్సవాలు జరుగుతున్నాయి. పలు గ్రామాల్లో వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసి పూజలు నిర్వహిస్తున్నారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వినాయకుడి విగ్రహాలు ఏర్పాటు చేసి మండపాల వద్ద ప్రత్యేక పూజలు, ఉభయాలు నిర్వహించారు. పలుచోట్ల యువకులు ఉట్టి మహోత్సవాలు చేపట్టారు. భక్తులు అధిక సంఖ్యలో గణేష్ మహారాజ్‌లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



వెంకటగిరి: మోటారుసైకిళ్ల ప్రదర్శనలో కుమార్‌రాజా సర్వజ్ఞకుమార యాచేంద్ర



రాపూరు: కొలువుదీరిన గణేషుడు



వెంకటగిరి: వినాయకుడ్ని దర్శించుకుంటున్న పట్టణ ప్రజలు



రాపూరు: అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

విద్యార్థుల అభ్యున్నతికి తల్లిదండ్రుల పాత్ర కీలకం



ఉపాధ్యాయినిని సన్మానిస్తున్న నిర్వాహకులు

డక్కిలి: విద్యార్థుల అభ్యున్నతికి తలిదండ్రుల పాత్ర కీలకమని నెల్లూరు సింహపురి హస్పిటల్‌లో కిడ్నీ వైద్యనిపుణుడు మాధవ్ దేశాయ్ అన్నారు. మండలంలోని కమ్మపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి నర్రావుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలు అందించారు. తాము చేస్తున్న ఈ యజ్ఞంలో అందరు పాలుపంచుకోవాలని నర్రావుల ఫౌండేషన్ నిర్వాహకులు ప్రకాశం నాయుడు అన్నారు. 8, 10వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేశారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించిన కొమ్మిన కోటేశ్వరరావు, ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని ఉప్పల సరళను శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు విజయ కుమార్ మెమోరియల్ సూపరింటెండెంట్ జయకుమార్, ఎంఈవో వెంకటేశ్వర్లు, ట్రాన్స్‌కో ఏఈ జహీరుద్దీన్ ఆహ్మద్, డక్కిలి హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు నెల్లూరు సుబ్రహ్మణ్యం, మాదవాయపాళెం సింగిల్ విండో అధ్యక్షుడు నర్రావుల వేణుగోపాల్, వెంబులూరు ప్రాథమిక పాఠశాల హెచ్.ం దూడల పెంచలయ్య పాల్గొన్నారు.

రెండు మద్యం షాపుల సీజ్

డక్కిలి: డక్కిలిలో రెండు మద్యం షాపులను శనివారం ఎక్సైజ్ ఎస్ఐ మల్లికార్జున్ సీజ్ చేశారు. గుంటూరు ఎక్సైజ్ శాఖ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేయగా కమ్మపల్లి రోడ్డు సెంటరులోని మద్యం షాపులో నీరు కల్తీ దేవునివెల్లంపల్లి మార్గంలో ఉన్న మరో షాపులో గత ఏడాది విక్రయించాల్సిన మద్యం సీసాలు ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఆ మేరకు అప్పట్లో కేసు నమోదు చేసి రెండు మద్యం షాపుల్లో పనిచేస్తున్న క్యాషియర్లను అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచారు. అనంతరం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు రెండు షాపులను సీజ్ చేశారు.



డక్కిలిలో సీజ్ చేసిన మద్యం షాపు

తప్పు చేస్తే ఎవరైనా శిక్షార్హులే..

● 31న నియోజకవర్గస్థాయి బహిరంగ సభ ● ఎమ్మెల్సీ, బీద రవిచంద్ర

వెంకటగిరి: తప్పు చేస్తే ఎవరైనా శిక్షార్హులేనని టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర అన్నారు. శనివారం వెంకటగిరి వచ్చిన ఆయన స్థానిక ఈశ్వరయ్య కల్యాణ మండపంలో విలేఖరులతో మాట్లాడారు. క్రికెట్ బుకీల అరెస్టులు, విచారణ విషయంలో ఎటువంటి రాజకీయ ప్రమేయం లేదన్నారు. ఈ వ్యవహారంలో అధికార పార్టీ ప్రమేయం ఉన్నా వారిపై కూడా చట్టం చర్యలు చేపడుతుందన్నారు. వైసీపీ నాయకులు చేసిన తప్పును కప్పి పుచ్చుకొనేందుకు టీడీపీపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇసుక అక్రమరవాణా, క్రికెట్ బెట్టింగ్, బెల్టుషాపులు నిర్వహణలో ప్రమేయం ఉన్నవారు ఎంతటివారైనా శిక్షార్హులేనన్నారు. టీడీపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధితో ప్రజలు చూపుతున్న ఆదరణ చూసి ఓర్వలేని జగన్ పిచ్చిపట్టిన వాడిలా వ్యవహరిస్తూ కారు కూతలు కూస్తున్నారని దుయ్యపట్టారు. జిల్లాలోనే తొలిసారిగా పట్టణంలోని విశ్వోదయ ప్రభుత్వ కళాశాల క్రీడా ప్రాంగణంలో ఈనెల 31వ తేదీన టీడీపీ బహిరంగసభ నిర్వహించనున్నట్లు రవిచంద్ర తెలిపారు. ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, పార్టీ నాయకులతో కలిసి పట్టణంలోని ఆర్పీఎం క్రీడా ప్రాంగణాన్ని, విశ్వోదయ కళాశాల క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించి సభ నిర్వహణకు అనుకూలమైన స్థలంగా విశ్వోదయ క్రీడా ప్రాంగణాన్ని నిర్ధారించామన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే బహిరంగ సభలను వెంకటగిరి నుంచి ప్రారంభించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ నుంచి ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. చుట్టపు చూపుగా వచ్చిపోయే వారుకూడా టీడీపీని, ఎమ్మెల్యేని విమర్శించడం హస్యాస్పదంగా ఉందని జడ్పీ చైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డిపై విమర్శలు కురిపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జడ్ శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ పులికొల్లు రాజేశ్వరరావు, డక్కిలి ఎంపీపీ పోలంరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు కేవీకే ప్రసాద్ నాయుడు, మంకు ఆనంద్, శ్రీరామ్‌దాసు గంగాధర్, తోట రామచంద్రయ్య, జొన్నాదుల శ్రీను, పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



విశ్వోదయ కళాశాల క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న బీద రవిచంద్ర, ఎమ్మెల్యే కురుగొండ్ల